18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 26 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

## కనుల పండువగా కల్పవృక్ష వాహన సేవ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 18వతేది బుధవారం నుంచి వైభవంగా జరుగుతున్న స్వామి వారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా బుధవారం వైభవంగా



కల్పవృక్ష వాహనంపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్ పూజలు నిర్వహించారు ప్రత్యేక ఉత్సవాలలో పుష్ప పల్లకి సేవ. కల్పవృక్ష వాహనం. తెప్పోత్సవం వంటి సేవలు ప్రధానమైనవి. ఇందులో కల్పవృక్ష వాహనానికి ఆలయ వరుస ఉభయదారులైన ఆలయ కార్యా నిర్వాహణాధికారి, ఆలయ అధికార్లు, ఆలయ అర్చకులు. ఆలయ సిబ్బంది. ఉభయదారులుగా వ్యవహరించారు. ప్రతి ఏడాది స్వామివారికి కల్పవృక్ష వాహనసేవలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. బుధవారం ఉదయం వేకువ జామున 4గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు వివిధరకాల పరిమళ సుగంధద్రవ్యాలతో అభిషేకం చందన అలంకరణ సేవ నిర్వహించారు. అలాగే వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామి వేదపండితుల మంత్ర ఘోష నడుమ ధూప దీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు, పంచామృతం పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంతో పాటు గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, అణివేటి మండపం, సుబుధ మండపం వంటి ప్రదేశాలను అరటి బొద్దెలు, మామిడి తోరణాలు వివిధ రకాల పరిమళ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. 108 పాల కళశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామిని వివిధ రకాల పరిమళ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కల్పవృక్ష వాహనంపై ఉంచి కాణిపాకం పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఉదయం నుంచి కేరళ వాయిద్యం చెక్కభజనలు లంబాడి నృత్య ప్రదర్శనలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో. కార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఎఈవోలు విద్యాసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవరెడ్డి, సూపర్ డెంట్లు, కోదండపాణి, వాసు, శ్రీధర్ బాబు, రంగస్వామితో పాటు ఆలయ ప్రధాన అర్చకులు, యన్.సోమశేఖర్, ఉపప్రధాన అర్చకులు కె.ధర్మేశ్వర్ గురుకుల్, రాఘవేంద్ర గణేష్ గురుకుల్. శివకుమార్, (వంశీ) బాలసుబ్రమణ్యం, శ్రీనివాస ఆచార్యులు, హరీష్ స్వామి. ఉన్ని కృష్ణ గురుకుల్, వేద పండితులు, ఆలయ సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## చుట్టుగుంటలో కోట్లు కొల్లగొడుతున్న

# మట్టి మాఫియా

అధికారుల నిర్లక్ష్యం వల్ల లోతు తెలియదు.. ప్రాణం నిల్వదు

అనుమతులు లేకుండా చెరువులో యథేచ్ఛగా తవ్వకాలు

చుట్టుగుంట చెరువు కుపొంచివున్న ప్రమాదం

రాత్రింబవళ్లు యథేచ్ఛగా టిప్పర్లలో తరలింపు

విషయం తెలిసిన తెలిసి తెలియనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోని ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, అధికారులు

కలెక్టర్ గారు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల పరిధిలోని చుట్టుగుంట చెరువు నుండి భారీ ఎత్తున కోట్ల రూపాయలు విలువచేసే మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. హిటాచీలతో చెరువులో పెద్దపెద్ద గోతులు తవ్వుతున్నారు. చెరువులోని మట్టిని ఇష్టా రాజ్యాంగ అనుమతులు లేకుండా విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేపడుతుండడంతో ఆ గుంతలు ప్రాణాలు తీసే నరకకుపాలుగా మారుతున్నాయి. వర్షా కాలంలో

మిగతా 2లో

◆వైద్యుల సిఫార్సు లేకుండానే మందుల విక్రయం... ◆ప్రజల ప్రాణాలతో చెలగాటం
◆లైసెన్సులు ఒకరిది నిర్వహణ మరొకరిది...

## జిల్లాలో మెడికల్ మాఫియా...!

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం

మామూళ్ల మత్తులో ఉన్నత అధికారి




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలను దోచుకోవడానికి అనేకరకాల మాఫియాలను మనమందరం చూసి ఉంటాం అన్ని మాఫియాలో కన్నా మన కంటి ముందే నిరంతరం కనిపిస్తున్న డ్రగ్ మాఫియా గురించి నిజనిజాలను తెలుసుకో లేక ఆ మాఫియా బారినపడి డబ్బులను పోగొట్టుకోవడం తోపాటు తమ ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితిని కొనితెచ్చుకుంటున్నాం. సాధారణంగా ఎర్రచందన, భూ మాఫియా, ఇసుక మాఫియా వంటి వాటిలో ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఉండకపోవచ్చు అయితే ఈ మెడికల్ మాఫియా ద్వారా ప్రాణాల పోగొట్టుకున్న పరిస్థితి కంటి ముందే కనిపిస్తున్న దానిపై ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈమెడికల్ మాఫియా కోట్ల రూపాయల్లో అవినీతికి పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. ఈమెడికల్ మాఫియాకు ప్రభుత్వం విధించే నిబంధనలో ఏమాత్రం వర్తించదు. ప్రభుత్వనిబంధనలను తూచ్ అంటూ ఉల్లంఘిస్తూ తమ ఇష్టానుసారం మెడికల్ షాపుల ద్వారా తమకు తోచిన మందులను విక్రయిస్తూ అందిన కాడికి అందినంత సొమ్మును రోగుల నుండి వసూలు చేసుకుంటున్నారు. నిబంధనల మేరకు మెడికల్ షాపుల నిర్వహణ కత్తిమీద సామ లాంటిది. మెడికల్ షాపులను నిర్వహించేందుకు తగినఅర్హతను కలిగి ఉన్న వ్యక్తులు మాత్రమే మెడికల్ షాపులను నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. అయితే చిత్తూరు జిల్లా పరిస్థితి చూస్తే ఎలాంటి అర్హత లేనివారు విచ్చలవిడిగా మరొకరి పేరుతో ఉన్న సర్టిఫికెట్లను ఆశరా చేసుకొని ప్రజలకు ఇష్టానుసారంగా మందులను విక్రయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మెడికల్ షాపును ప్రభుత్వా

మిగతా 2లో

## నకిలీ డీ-పట్టాలు సంగతి తేలుస్తాం

వి.కోట గ్రామ రెవెన్యూ అధికారి తీరుపై జేసీ ఆగ్రహం

ఉచిత భూ యాజమాన్య హక్కుల రికార్డులు తనిఖీ

శ్మశానవాటికలను వదలని భూకబ్జాదారులు

భూమి కన్వర్షన్ లేకుండా కో కొల్లలుగా అక్రమ లేఔట్లు

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలంలో నకిలీ భూ డి-పట్టాల బాగోతం కథ తేలుస్తామని చిత్తూరు జిల్లా సంయుక్త పాలనాధికారి విద్యాదరి తెలిపారు. బుధవారం మండలంలో పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పలువురు వి.కోట పట్టణంలో భూములు విలువలు పెరగడంతో నకిలీ దరఖాస్తు పట్టాలు తయారు చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. నిబంధనకు విరుద్ధంగా వ్యవసాయ భూములను వ్యవసాయ ఇతర పనులకు వినియోగిస్తున్నారని, అక్రమ లేఅవుట్లు వేస్తూ స్మశాన భూములను సైతం కలిపి విక్రయించేస్తున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చట్టవిరుద్ధంగా ప్లాట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. వివరాలు నమోదు చేసుకున్నారు.తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల కాలంలో నకిలీ డీపట్టాల బాగోతం హెచ్చుమీరుతోందన్నారు. నకిలీ పట్టాల సంగతి తేలుస్తామని, వి.కోట గ్రామ రెవెన్యూ అధికారి అక్రమాలకు పాల్పడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు.గ్రామ సచివాలయ సర్వేయర్ పలువురికి అక్రమంగా 50ఏళ్లు అనుభవం అంటూ తప్పుడు అనుభవ ధృవపత్రాలు ఇస్తున్నారని ఫిర్యాదు చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల్లో కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. అందులో భాగంగానే వి.కోటలో క్షేత్ర స్థాయిలో భూములు పరిశీలించామన్నారు. ఫిర్యాదు దారులు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను



మిగతా 2లో

# చుట్టుగుంటలో కోట్లు కొల్లగొడుతున్న మట్టి మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

నీళ్లు చేరి ఆ గుంతల లోతు తెలియక ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు మండలంలో చాలానే ఉన్నాయి. పశువులను కడగడానికి వెళ్లిన వారు, పశువులకు నీళ్లు తాపటానికి వెళ్లినవారు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్న వారిని చూస్తున్నాం. తవ్వకాలను ఉదయం నుంచి రాత్రుల్లోను, మధ్యాహ్న సమయంలోను ఎక్కడపడితే అక్కడ వారికి అనుకూలమున్న ప్రదేశాల్లో తవ్వకాలు చేపడుతున్నారు. తవ్వకాలు జరిగిన విషయం గ్రామస్తులకు తెలియకపోవడంతో గుంతలలోతు తెలియక అమాయకులు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఇంత భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులలో చలనం లేదని, ఇది రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఖనిజ సంపద దోపిడీని అడ్డుకునేందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన నిర్ణయాలను, కొత్త చట్టాలను తీసుకొస్తున్నా. మరోవైపు మాఫియా కొత్త మార్గాలను అనుసరిస్తూ విలువైన గ్రావెల్‌ను దోచుకుంటోంది. ఇంత జరుగుతున్నా. మండలంలోని స్థానిక అధికారులు కానీ, ఇరిగేషన్ శాఖ అధికారులు కానీ, జిల్లాస్థాయిలో మైనింగ్ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు తెలిసే మాఫియా గ్రావెల్ తవ్వకాలు చేపడుతోందా అన్న సందేహాలు కూడా పలువురిలో వ్యక్తమవుతున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గిరిజనులు అంటున్నారు. ఒకవైపు టిప్పర్ల సౌండ్, మనుషులు కూడా కనపడని దుమ్ము, ధూళితో నిండిన రహదారులపై ముందు ఏ వాహనం వస్తుందో కూడా తెలియని పరిస్థితిలో చుట్టుగుంట గిరిజన ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. కోట్ల రూపాయలు విలువచే చెరువు మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత భారీ ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు కానీ, మైనింగ్ అధికారులు కానీ పట్టించుకునే పాపాన లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో ఎక్కడ తవ్వకాలు జరిపినా ప్రభుత్వానికి రుసుం చెల్లించాలి. కానీ ఇవేమీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి కొడుతూ యధేచ్ఛగా చెరువుల్లో మట్టి తరలిస్తున్నారు. మట్టి రవాణా గురించి పలుసార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, వార్తలు ప్రచారం అయినప్పుడు కొన్ని రోజులు పనులను ఆపి సద్దుమనిగాక మళ్ళీ విజృంభించి అక్రమ రవాణా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులే అక్రమార్కులకు వెన్నుదన్నులా ఉన్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ప్రకృతి సంపదను కాపాడాలని కోరుతున్నారు.

**చుట్టుగుంట చెరువును పరిశీలిస్తే...** ఓజిలి మండలంలోని చుట్టుగుంట చెరువులో జరుగుతున్న అక్రమ తవ్వకాలను ఒకసారి పరిశీలిస్తేపై సందేహాలు, అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. వాస్తవానికి ఉండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని చుట్టుగుంట చెరువులో గ్రావెల్ తవ్వకానికి సంబంధించి ఇరిగేషన్ ,మైనింగ్ ,రెవిన్యూ ,అధికారులు అనుమతులు ఇవ్వలేదు. అయితే మట్టి మాఫియా అడ్డుఅదుపు లేకుండా కోట్ల రూపాయలు విలువచేసే మట్టిని అక్రమంగా తరలించకపోతున్నారు.

**అనుమతులు లేకుండా తవ్వకాలు...** నిబంధనల మేరకు ప్రభుత్వభూముల్లో మట్టి,గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి అనుమతులు కావాలంటే సంబంధిత శాఖలకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. అందుకు సంబంధించి కొంత మొత్తాన్ని ముందుగా ప్రభుత్వానికి చెల్లించాలి. ఆ తర్వాత మైనింగ్, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా రెండు నుంచి రెండున్నర అడుగుల మేరకు మాత్రమే తవ్వకాలు జరపాలి. అంతకుమించి అరడుగు తవ్వినా అది నిబంధనలకువిరుద్ధమే అవుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చుట్టుగుంట చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను పరిశీలిస్తే పది నుంచి పదిహేను అడుగుల లోతు తవ్వకాలు జరిపినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు ఇది పూర్తి విరుద్ధం. చట్టరీత్యా కూడా నేరం. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పడుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉండటం వెనుక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మట్టి మాఫియా ఇచ్చే మామూళ్లతో సరిపెట్టుకున్న అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు సైతం బలంగా ప్రజల్లో వినిపిస్తున్నాయి. అయితే అంతపెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నా.. సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం గమనార్హం. చుట్టుగుంట చెరువుల్లో తవ్వకాలపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. వీటిపై సమగ్ర విచారణ చేసి చర్యలుతీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

**గుంటలు లోతుగా పెట్టడం వల్ల ప్రమాదం...** ప్రస్తుతం చెరువులో పూర్తిగా ఎండిపోవడంతో చెరువుమట్టిని ఇష్టానుసారంగా గుంతలుపెట్టి మట్టిని ఎత్తడం జరుగుతుంది. ఇలా చేయడం వలన చెరువులో నీళ్లు చేరితే అందులో ఎక్కడ గుంటలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు. అలాగే అక్కడి గిరిజనులు, రైతులు, మూగ జీవాలు నీళ్ళకు వెళ్లి ఆ గుంటలో పడే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటినీ ఆలోచించకుండానే వ్యాపారస్తులు వారి స్వలాభం కోసం ఇలా మట్టిని గుంటలు పెట్టి మరి ఎత్తడం జరుగుతుంది.

**అలాంటి అనుమతులు ఇవ్వలేదు: ఇరిగేషన్ అధికారులు**

చుట్టుగుంట చెరువులో మట్టి తరలింపునకు సంబంధించి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని . చెరువు మట్టిని అక్రమంగా తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామని, వాహనాలు, తరలించిన మట్టి ఆధారంగా గుర్తించి చర్యలు తీసుకుంటాం. ఈ విషయమై పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు మురళికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉత్తమ ఉపాధ్యాయుడు గుమ్మడి మురళికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ దేశంలో నిస్వార్ధమైన నిజాయితీకి నిబద్దకి ఒకే ఒక వృత్తి ఉపాధ్యాయుడు వృత్తి అని తెలియజేశారు.



ఒక ఉపాధ్యాయుడికి అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలు వాటికి అతీతంగా ఉపాధ్యాయుడు విద్యాబోధన అందించేవారు ప్రతి పిల్లవాడిని బంగారు భవిష్యత్తు పొందాలని తపనపడే నిస్వార్థ వృత్తిలో ఉండేది ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు అని తెలియజేశారు. మరోసారి గుమ్మడి మురళి గారినిఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం కేశవులు, ఎల్ శంకర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఆశ కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆగ్రహానికి గురి కాక తప్పదు

**పాపాలు చేసి ప్రమాణం చేస్తే ప్రజలు నమ్మరు : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అత్యంత పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీకి పాల్పడి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన ఎంతటి వారైనా శ్రీవారి అగ్రహానికి గురిగాక తప్పదు



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెచ్చరించారు. శ్రీవారి లడ్డు ప్రసాదంలో నెయ్యిలో జంతుకొవ్వు వినియోగంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో జనసేన అధ్యక్షులు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టారు. పవన్‌కు సంఘీభావంగా బుధవారం ఆటోనగర్‌లోని శివాలయంలో మహాహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సతి సమేతంగా హాజరై పవన్‌కళ్యాణ్ దీక్ష విజయవంతం కావాలని హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రివర్స్ టెండరింగ్ విధానంతో శ్రీవారి నైవేద్యంకు జంతుకొవ్వును వినియోగంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ టిటిడి ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిల పాత్ర ఉందని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి నిజాలను బయటపెడతాయన్నారు. దేవుడిపై నమ్మకం లేని భూమన కోనేటిలో మునిగి ప్రమాణం చేస్తే నమ్మే వాళ్లు ఎవరూ లేరని చెప్పారు. కేవలం తన తప్పులను మన్నించమని కరుణాకర్ రెడ్డి శ్రీవారిని మొక్కుకున్నారని తెలిపారు. కల్తీ నెయ్యి కారకులు జైలుకెళ్ళడం ఖాయమని జోష్యం చెప్పారు. కలియుగ వైకుంఠదేవుడు పాపాలుకు పాల్పడిన ఏ ఒక్కరు శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, రాజా రెడ్డి, పాటకం వెంకటేష్, కీర్తన, బండ్ల లక్ష్మీపతి రాయల్, రాజేష్ ఆచారి, గోపి, ధనలక్ష్మి, ఆదినారాయణ, మోహన్ రెడ్డి, రవి, మంజుల, మణి రాయల్ పాల్గొన్నారు.

## నకిలీ డి-పట్టాలుసంగతి తేలుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పూర్తిగా విరుద్ధంగా ఉందని వారిని హెచ్చరించారు. రెవెన్యూ రికార్డుల మేరకే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు పట్టా మంజూరై 20 ఏళ్లు పూర్తయిన భూములకు ఉచిత యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. వాటికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఓ వికలాంగుడు తనకు రావలసిన భూమికి పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు చేయాలని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పార్వతి, మండల రెవెన్యూ అధికారి మోహన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మెడికల్ మాఫియా..!

(మొదటిపేజీ తరువాయి)

నిబంధనల మేరకే నిర్వహించాల్సి ఉంటుంది.... షాపు నిర్వహణ కోసం బి ఫార్మసీ, డి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యను అభ్యసించి వారు అర్హులు వీరికి నిబంధనల మేరకు ప్రభుత్వా అనుమతులు అంటే లైసెన్సులు అందించడం తద్వారా లైసెన్స్ పొందిన వ్యక్తులు ఆ లైసెన్స్‌తో పాటు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అభ్యసించిన నిరుద్యోగుల సహాయంతో దగ్గరుండి వైద్యులు తమ ఆసుపత్రి స్లిప్పుల ద్వారా సిఫార్సు చేసే మందులను విక్రయించవలసి ఉంటుంది అయితే జిల్లా వ్యాప్తంగా ఏ మెడికల్ షాపుల్లో కూడా ఇలాంటివి విక్రయాలు జరగడం లేదు.... అలాగే కొంతమంది బి ఫార్మసీ బీఫార్మసీ ఎం ఫార్మసీ చేసిన వ్యక్తులు డబ్బులకు కక్కుర్తి పడి తమ సర్టిఫికెట్లను ఈ మెడికల్ మాఫియా వ్యక్తులకు లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు అమ్ముకోవడంతో వారు వీరి పేరు మీద ఉన్న లైసెన్సుల తో దుకాణాలను నిర్వహిస్తూ కోట్ల రూపాయలకు పడగెత్తుతున్నారు. నిబంధనల మేరకు ప్రతి మెడికల్ షాప్ నందు పై కోర్సులను చదివిన వారు దగ్గరుండి మందులను విక్రయించవలసి ఉంటుంది అలా విక్రయించిన మందులకు సంబంధించి అధికారిక బిల్లును కూడా కొనుగోలు దారుకు అందించాలి అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడ గాని పదుల సంఖ్యలో దుకాణాలను తప్ప మిగిలిన వారు ఎవరు కూడా అధికారిక రసీదులను ఇవ్వకుండా కేవలం మందులు ఇచ్చే కవర్లపైనే లెక్కలు వేసి కొనుగోలుదారుల నుండి డబ్బులను వసూలు చేసుకుంటున్నారు... జిల్లా వ్యాప్తంగా1112 పైగా రిటైల్ షాపులు హోల్సేల్ దుకాణాలు ఉన్నాయి అయితే ఈ షాపుల్లో ఎక్కువ శాతం బినామీ పేర్లతో నడిపిస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది.. ఎలాంటి అనుభవం లేని ఈ బినామీలు మెడికల్ మాఫియా పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులలో ఉండే మెడికల్ షాపుల్లో అత్యధిక శాతం ఎలాంటి అనుమతులు లేనటువంటివే అని కూడా తెలుస్తోంది ఈ ఆసుపత్రులలో వైద్యులు ఉండడంతో ఆ వైద్యులు వారి ఆసుపత్రిని ఆశ్రయించే రోగుల కోసం వారే మెడికల్ దుకాణాలను నిర్వహిస్తున్నారని కూడా తెలిసింది. వైద్యులు అయినా కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు మెడికల్ షాపులను ఫార్మసిస్టుల ద్వారానే నిర్వహించాలి అలా కాకుండా నిర్వహిస్తే అది ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన అవుతుంది అది తెలిసిన చాలామంది వైద్యులు ఏమాత్రం పట్టించుకోకుండా లక్షలాది రూపాయలను మందుల రూపంలో రోగుల నుండి దోచుకు తింటున్నారు. వెయ్యికి పైగా ఉన్న దుకాణాలలో ఏ మాత్రం ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా నేటికీ మెడికల్ మాఫియా పేరుతో కొంతమంది ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్న సంబంధిత జిల్లా డ్రగ్ కంట్రోల్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వెనుక పలు రకాల బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు జిల్లా డ్రగ్ కంట్రోల్ శాఖ జిల్లాలో ఎక్కడ ఉందో కూడా తెలియని సందర్భంగా ప్రస్తుతం జిల్లాలోని నెలకొంది. ఆ శాఖ ఉన్నా కూడా దాని పనితీరు ఎలా ఉంటుందో ఎవరికి తెలియకపోవడం ఆశ్చర్యకరం. ఇలాంటి డ్రగ్ మాఫియాకు సంబంధించిన మెడికల్ దుకాణాల నిర్వహణదారుశలపై కొరడా కొరడా దులిపించ వలసిన ఆ శాఖ ఇప్పటివరకు ఎక్కడ గాని దాడులు నిర్వహించిన సంఘటన కను చూపుమేరకు కనిపించడం లేదు. మెడికల్ షాపుల ద్వారా విక్రయిస్తున్న మందులకు రేట్లు సైతం అధికంగానే వసూలు చేస్తున్నారు. సాధారణంగా మెడికల్ షాపుల్లో నిర్వాహకులకు ప్రతి రకానికి చెందిన మాత్రలు ఇతర మందులపై 20 శాతం నుండి 40 శాతం మరకు లాభం ఉంటుందంటే వారి నెలసరి ఆదాయం ఎంత మేరకు ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది లాభాలు అధికంగా ఇస్తున్న వ్యాపారం కనుక దీనిపై మెడికల్ మాఫియా కన్నేసి కోట్ల రూపాయలను కొల్ల గొడుతుందని కూడా ఆరోపణలు ఉన్నాయి... కనీసం మందుల రిటైల్ కొనుగోలు దారులకు ఐదు నుండి 10 శాతం రాయతిని ఇచ్చే అవకాశం ఉన్న ఎవరు గాని ఆ రాయితీని పట్టించుకోకుండా మాత్రలపై ఇతర మందులపై ఉండే ఎమ్మార్పీ రేట్ల కే ఎలాంటి బిల్లు లేకుండా విక్రయించడం జరుగుతుంది..... ఈ మెడికల్ మాఫియా ఆగడాలు రోజురోజుకు ఇచ్చుమీరుతున్న వీరిని అడిగే నాథుడే లేకపోవడంతో వీరి ఆదాయం కోట్లలో కొనసాగుతూ దర్జాగా రోగుల నుండి డబ్బులను దోచుకు తింటున్నారు ఇకనైనా వీరి ఆగడాలను అరికట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది.

## నూతన దంపతులకు సీఎం స్టాలిన్ ఆశీర్వాదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నరువి ఆసుపత్రి వ్యవస్థాపకులు జీవి సంపత్ కుమారుడు నితిన్ సంపత్ దంపతులను తమిళనాడు సీఎం ఏంకే.స్టాలిన్ ఆశీర్వదించారు. ఇటీవల నితిన్‌కు అడయార్ ఆనందభవన్ ఎండీ కేటీ వెంకటేషన్ కుమార్తె అభిరామితో వేడుక వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి సీఎం స్టాలిన్ హాజరు కాలేకపోయారు.దీంతో నూతన దంపతులను బుధవారం ఆయన నివాసానికి ఆహ్వానించి తన సతీమణి దుర్గా స్టాలిన్‌తో కలసి వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.



## నేడు "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ తెలిపారు. "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు మధ్యాహ్నం 12 నుంచి 1 గంట మధ్య ఫోన్ నెంబర్ 9849907885కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. కార్యక్రమానికి చిత్తూరు నగరపాలకతో పాటు చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల స్థితికి సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనం నడిపి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తికి 14 రోజులు పుత్తూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు వెదురుకుప్పం సబ్‌ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బయ్య బుధవారం తెలిపారు. మండలంలోని మారేపల్లి హరిజనవాడకు చెందిన పవన్ కుమార్ (23) మంగళవారం సాయంత్రం చవటగుంటలో మద్యం సేవించి వాహనం నడుపు తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పవన్ కుమారును బుధ వారం అరెస్టు చేసి పుత్తూరు కోర్టుకు తరలించగా పుత్తూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.



## చారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల సచివాలయ పరిధిలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ పంటపొలాల్లో సేంద్రియ ఎరువులు వాడుతూ అధిక దిగుబడులు సంపాదించవచ్చునన్నారు. అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి సాగులో ఎరువుల వాడకపు పద్దతులను వివరించారు.ఈమధ్య కాలంలో రైతులు రసాయన ఎరువులను ఎక్కువగా వాడుతున్నారని, వాటిని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని అలవర్చుకోవాలన్నారు. మన ప్రాంతంలో పట్టుపురుగుల పెంపకానికి అనువైన ప్రదేశమని, ప్రభుత్వం వారు పట్టుపరిశ్రమ అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తుందన్నారు. మొక్కలు పెంపకం నుండి షెడ్డు నిర్మాణము,పట్టుగూళ్ళు మార్కెటింగ్ వరకు రాయితీలు ఉంటాయని, ఆసక్తిగల రైతులు సెరికల్చర్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మధుసూధన్ రెడ్డి, ఏఎస్ఓ రామిరెడ్డి నాయక్, టి.ఎ.రమణ, వి.యస్.ఎ పాపయ్య, సర్పంచ్ విజయకుమారి, రైతులు రఘునాథరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై కేసు కొట్టివేత

**వరదయ్య పాలెం, మేజర్‌న్యూస్:** కేసు నమోదైన 19 రోజుల్లోనే కొట్టివేయడం ఇన్ గమనార్హం. ఆరోపణల నుండి కడిగిన ముత్యంలా బయటపడ్డ ఎమ్మెల్యే. ఎమ్మెల్యే పై వెంటనే సస్పెన్షన్ ఎత్తి వేయాలి. హర్షం వ్యక్తం చేస్తున్న సత్యవేడు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై లైంగిక ఆరోపణలు చేస్తూ నమోదైన కేసును హైకోర్టు కొట్టివేస్తూ బుధవారం తీర్పును వెలువరించింది. ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలతో ఈనెల 5వ తేది తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో అత్యాచార కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై నిరాధార ఆరోపణలతో కేసు నమోదు చేశారని, ఇందులో తన ప్రమేయం లేదని, కేసును కొట్టి వేయాలని ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే కేసు పెట్టిన మహిళ ఈ కేసులో నిజం లేదని, తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు అవాస్తవమని కోర్టులో లాయర్ ద్వారా అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి హైకోర్టు బుధవారం తీర్పును వెలువరిస్తూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై నమోదైన కేసును కొట్టివేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే పై కేసు కొట్టి వేయడంతో ఆయన పై వచ్చిన ఆరోపణల నుండి కడిగిన ముత్యంలో బయటికి వచ్చినట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలోని కూటమి పార్టీల శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేపై విధించిన సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని, ఎమ్మెల్యే మళ్లీ ప్రజల్లోకి యధావిధిగా రావాలని, పార్టీ ప్రతిష్టకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్యవేడు నియోజకవర్గం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు

**ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
**ఇది మంచి ప్రభుత్వం సభలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. అందుకే అందర్నీ కలుపుకొని ముందుకు వెళున్నా. రానున్న రోజుల్లో చిత్తూరు నగరంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రజాపాలనను పురస్కరించుకొని బుధవారం బిఎస్ కణ్ణన్ ప్రభుత్వ కళాశాల మైదానంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో స్థానిక నాయకులు, అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నగరంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతోపాటు ఇతర సంక్షేమ ఫలాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ అందించేలా కృషి చేస్తానన్నారు. పారిశ్రామికపరంగా, సాఫ్ట్వేర్ రంగంలో, మౌలిక సదుపాయాలు రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రజలకిచ్చిన ప్రతి హామీని రానున్న మూడు నాలుగు నెలల్లో పుర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు.

**మీ సమస్యలు చెప్పండి...** సమావేశంలో భాగంగా హాజరైన మహిళలతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పలు ప్రాంతాల్లో నీటి సమస్య, రోడ్లు కాలువల నిర్మాణం, బస్సు సర్వీసులు, టిడ్కో గృహాలు, పింఛన్లు వంటి సమస్యలను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే అందరి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో భాగంగా నగర కమిషనర్ పి.నరసింహప్రసాద్ గడిచిన వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహసింహులు, మాజీ మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇందు మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, నగరపాలక అధికారులు, మహిళలు పాల్గొన్నారు.




## పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం పొందుదాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పరిసరాలలోని వ్యర్థాలను పరిశుభ్రపరచి తద్వారా పరిపూర్ణ పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుదామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవంతో పాటు కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. అనంతరం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్)ఇంచార్జ్ డా.జి.శారద, విద్యార్థినిలతో కలిసి కళాశాల ఆవరణంలో చెత్తా వ్యర్థాలను తొలగించి పరిశుభ్రపరిచారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి హాస్టల్ వరకు ర్యాలీ చేపట్టి డ్రైవ్‌ను నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అంబాసిడర్‌గా వ్యవహరించి వారి కుటుంబాలలో సమాజంలో పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేయాలని కోరారు. అలాగే తమ గ్రామాలలో వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కొరకు వ్యక్తిగత బాధ్యత వహించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం విచ్చేసి విద్యార్థినిలకు జాతీయ సేవా పథకం ప్రాధాన్యతను వివరించారు. నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవని పెంపొందించుకోవడం కోసం ఇది చక్కని వేదికన్నారు. అత్యవసర పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని జాతీయ సమైక్యత సామాజిక సామరస్యాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం వాలంటీర్స్‌కి అతిథుల చేత బహుమతులు ప్రశంశా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు, టిటిడి ఇంజనీరింగ్ విభాగం దామోదర్, ఉదయ్, డా. రాజేంద్ర ప్రసాద్, డా స్నేహలత, డా. జయమ్మ,కళాశాల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో బుధవారం దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలోని ఏకొల్లులో గల ఎంపిపి స్కూల్లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైద్యులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతుందన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాగా ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో సెప్టెంబరు 27న వేనుంబాక, 30న తొగముడి పిహెచ్‌సి పరిధిలోని కల్లూరులో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.పద్మావతి, సర్పంచ్ ఆవుల బ్లెస్సీ, పంచాయతీ కార్యదర్శి రామయ్య, స్థానిక నాయకులు బందిలి ఉదయకుమార్, యాగాని ఆదిముని, ముప్పాళ గోపాల్ రెడ్డి, హెచ్.వి మైథిలి, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, జ్యోతమ్మ, శివగాయత్రి, జ్ఞానేశ్వరి, ఏఎన్ఎంలు శ్రావణి, డోరతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు వీరమ్మ, మంజుల, అన్నపూర్ణ పాల్గొన్నారు.



**CHANGE OF NAME**

I, **PALAKONDU RAMA CHANDRAIAH,** (Old Name) R/o, 1/32, "Kumbhagiri, Atlur, Cuddapah DT AP. Have Changed "My Name and Sur Name as **PALAKONDA RAMA CHANDRA REDDY** "(New Name), S/O PALAKONDA YALLA REDDY"

**CHANGE OF NAME**

I, **KONAIAHGARI SIVA JYOTHI,** (Old Name) R/o, 9-320, "Lingala, Mannur, Rajampet, Cuddapah DT AP. "Have Changed My Sur Name as **NUGALA SIVA JYOTHI"** (New Name), W/O KONAIAHGARI NAGENDRA BABU

**CHANGE OF NAME**

I, **PALAKONDU YASODAMMA,** (Old Name) R/o, 1/32, "Kumbhagiri, Atlur, Cuddapah DT AP. Have Changed "My Sur Name As **PALAKONDA YASODAMMA** "(New Name), W/O PALAKONDA RAMA CHANDRA REDDY

# సీఎంకు రవి నాయుడు కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాధికారత సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబును బుధవారం సచివాలయంలో మొదటి బ్లాకులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ తనకు శాప్ చైర్మన్ గా సీఎం చంద్రబాబు అవకాశం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో క్రీడారంగం పూర్తిగా పడకేసిందని, విద్యార్థులు, యువత క్రీడలకు దూరమయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు రవినాయుడుకి వివరించారు. రాష్ట్రంలో క్రీడా రంగాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేయాలని సూచించారు. రవినాయుడు స్పందిస్తూ..రాష్ట్రంలో నిద్రావస్థలో ఉన్న క్రీడా రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు తన వంతు బాధ్యతను నిర్వహిస్తామని చెప్పారు. క్రీడారంగంలో ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. తనపై పెట్టిన గురుతర బాధ్యతను చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకోసం నిర్వహిస్తానని సీఎంకు రవినాయుడు తెలియజేశారు.



# ఉచిత ఇసుక పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం స్యాండ్ పోర్టల్ ద్వారా ఇసుకను ఉచితంగా పొందేందుకు అమలు చేస్తున్న విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి తో కలిసి నూతన ఇసుక విధానం 2024 లో భాగంగా ఇసుకను ఉచితంగా పొందడానికి ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏపీ సాండ్ పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా విధానాన్ని పరిశీలించుటలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం దిగువ మాసపల్లిలో స్టాక్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇసుకను బుకింగ్ చేసుకునేందుకు రూపొందించిన విధానంను జిల్లాలో ఇసుక స్టాక్ యార్డుల నందు సమర్థవంతం గా అమలు చేయాలని ఇందుకు మైనింగ్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇసుక ను ఆన్లైన్లో బుక్ చేసుకున్న ఒకటి లేదా రెండు పని దినాలలో ఇంటి వద్దకే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లతో ఈ విధానం అమలుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్, జెసి ఆన్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ విధానంలో ఎటువంటి ఇబ్బందులు లేవని నిర్దేశించిన సమయానికి చేరుకొని తీసుకొని వెళ్లడం జరుగుతున్నదని ట్రాక్టర్ డ్రైవర్లు వివరించారు.. స్టాక్ యార్డ్ నందు ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా విధానంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, మైన్స్ డిడి ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలే విద్యార్థుల భవితకు పట్టుకొమ్మలు

**- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**
**- చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ సెలబ్రేషన్స్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యాసంస్థలే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పట్టుకొమ్మలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు నగరం లోని పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకున్న ఎంపీకి, సిపిడిసి కార్యదర్శి రామకృష్ణ, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు, ఎన్.సిసి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలనే చేసి పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెఫెర్స్ సెలబ్రేషన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాద రావు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాసంస్థలే మిన్న అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య నభ్యసించినవారెందరో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజా ప్రతినిధులుగా దేశాన్ని పాలించారని, పాలిస్తున్నారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. అదే సమయంలో సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. పి వి కే ఎన్ లాంటి ప్రభుత్వ విద్యా సంస్థలు దేశ ప్రతిష్ఠతను ఇనుమడింప చేస్తున్నాయన్నారు. పివికేయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎప్పుడూ వెనుకాడనన్నారు. విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తున్న అధ్యాపకులను చిత్తూరు ఎంపీ ఈ సందర్భంగా అభినందించారు. సెలబ్రేషన్స్ తర్వాత చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు.







# నేటి పాలకులకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆదర్శం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్న వారి నోట మాట రానీయకుండా ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక గాంధీ విగ్రహం కూడలి వద్ద బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో దీన్ దయాలు ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని వాదించిన వ్యక్తి దీన దయాల్ ఉపాధ్యాయ అన్నారు. ఆయన చూపిన మార్గంలోనే భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఏకాత్మ మానవ దర్శనం తాత్విక సిద్ధాంతం ఆధారంగా అంత్యోదయ విధానం ద్వారా నిరుపేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు ముఖ్యంగా ఉజ్వల యోజన ద్వారా పేదవారికి గ్యాస్, జన్ ధన్ ఖాతాలు, ప్రధాని ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇండ్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం, దీన్ దయాళ్ గ్రామ జ్యోతి యోజన ద్వారా ప్రతి గ్రామానికి కరెంట్ సరఫరా, దీన్ దయాళ్ కౌశల్ యోజన ద్వారా స్కిల్ డెవలప్మెంట్ పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్నది కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దుర్గా రామకృష్ణ, రామ్ భద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు భగవద్గీత, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను పంపిణీ చేశారు.

# పండిట్ దీనదయాల్ జయంతిలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జన సంఘం నేత పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఘనంగా నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ బూత్ నెంబర్ 109 లో తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, వార్డులో బిజెపి కార్యకర్తలు, పాల్గొని పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మౌలిక వసతులు కల్పనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని, నగర పరిధిలోని అన్ని డివిజన్లో త్వరలో అన్ని వస్తువులు కల్పిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రజావేదిక పేరిట ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నెహ్రూనగర్ ఐఎస్ మహల్ వద్ద బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅథిగా పాల్గొన్నారు. అంగన్ వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. మిల్లెట్స్, ఆర్గానిక్ ఫుడ్ ను రుచి చూశారు. వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజల మన్ననలను పొందుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమతుల్యంతో పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్ళ పాలనలో అభివృద్ధి కుంటు పడి అప్పుల కుప్పగా రాష్ట్రం మారిందని ఆయన విమర్శించారు. ప్రధాని మోది సహకారంతో నిధులు పొందుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాసుల కక్కుర్తితోనే కల్తీ నెయ్యికు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ టిటిడి ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. దేవుడ్ని నమ్మని భూమన కరుణాకర్ రెడ్డి శ్రీవారి కోనేటిలో మునిగి ప్రమాణం చేయడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతున్న కోనేరులో



కరుణాకర్‌రెడ్డి మునిగి అపపవిత్రం చేశారని విమర్శించారు. సిట్ దర్యాప్తులో నిజాలు భయటపడటమే కాక నిందుతులు జైలుకెళ్ళడం ఖాయమన్నారు. స్వామి నిత్య కైంకర్యాలను కల్తీ చేసిన వాళ్ళు భగవంతుని శిక్ష నుంచి తప్పించుకోలేరని ఆయన తెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహయాదవ్, వూకా విజయ్‌కుమార్, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, నాగిడి విజయలక్ష్మి, జనసేన కార్పోరేటర్లు కల్పన యాదవ్, సికే రేవతి, ఉమ్మడి చిత్తూ రు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, ఆముదాల వెంకటేష్, పురుషోత్తం, ప్రభాకర్ రెడ్డి, కుమార్, గోవింద్, రోహత్, బిజెపి నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శాంతి హోమం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శాంతి హోమం బుధవారం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కల్తీ నెయ్యి ప్రసాదాలలో వాడి ఉంటే మచ్చ పోవాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పండితులు శాంతి హోమం నిర్వహించారు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో వివిధ జంతువులు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడకం జరిగిందనే చర్చ వాడిగా వేడిగా జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దర్యాప్తు చేయడానికి సిట్ ఏర్పాటు చేసింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో కూడా కల్తీ జరిగి ఉండొచ్చనే అనుమానంతో శాంతి హోమాలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో కూడా బుధవారం శాంతి హోమం జరిగింది. ఆలయ ఆవరణలో 16 కాళ్ళ మండపంలో అర్చకులు, వేద పండితులు, అధికారులు, సిబ్బంది హోమంలో పాల్గొన్నారు. దేవస్థానంలో మొదట నుండి క్వాలిటీ, క్వాంటిటీ చూడకుండా గాలికి వదిలేసి తిరుమలలో జరిగిందని ఎక్కడ హోమం చేయడం ఎంతవరకు సమంజసం భక్తులు చర్చించుకుంటున్నారు. ఏఏ సంస్థలు నుంచి ఎవరు నెయ్యి సరఫరా చేస్తున్నారు. ఎంతవరకు నాణ్యత ఉంది. కల్తీ జరిగిందా లేదా అనే నిర్ధారణ చేయాలి. నెయ్యి సరఫరా చేస్తున్న సంస్థలు పైన. కాంట్రాక్టర్ల పైన. వారిని ప్రోత్సహించిన నాయకులు. అధికారులు పైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి. కల్తీ జరిగి ఉంటుందనే అనుమానంతో శాంతి హోమం చేయడం ఎంతవరకు సమంజసమో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు ఆలోచించాలి. శాంతి హోమం చేశారంటే కల్తీ జరిగిందని అంగీకరించినట్లే అవుతుంది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంవత్సరాల నుండి ఒకే కాంట్రాక్టర్ బినామీ పేర్లతో సరుకులను సరఫరా చేస్తున్నారు. ఆయనపై టిడిపి నాయకులు అనేక ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సరుకులను, నెయ్యి, అన్నదానం, ప్రసాదాలను పరిశీలించి విచారణ చేస్తామని ప్రకటించారు. ఇది స్వాగతించాల్సిన విషయం. ఎవరి ఒత్తిడి లేకుండా. నిష్పాక్షికంగా విచారణ జరిగితే దోషులు ఎవరో తేలే అవకాశం ఉంది. భవిష్యత్తులో జరగకుండా కట్టడి చేసిన వారవుతారు. సరుకులు ఆలయానికి వచ్చిన సందర్భంగా వాటిని పరిశీలించి. పరీక్షించి తీసుకునే ఏర్పాట్లు కూడా చేయాలి. శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పల సరుకులు మొత్తం నాణ్యత చెకప్ చేయాలి. క్వాలిటీ చూడాలి. ఈ విధంగా మన దేవస్థానంలో ఎంతవరకు చెకప్ చేసిన పాపాన పోలేదు. దోసిన కాడికి దోచుకుని నాసిరికమైన సరుకులు సరఫరా చేశారు. దీనికి సంబంధించిన వారిపై సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని శ్రీకాళహస్తి శివయ్య భక్తులు కోరుతున్నారు.

## మన్నవరం బెల్ ఫ్యాక్టరీని
# సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పాలన సందర్భంగా బుధవారం మండలంలోని, మేలచ్చురు గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంచయ్య నాయుడు, ఈశ్వర్ రెడ్డి, పాపిరెడ్డి, కామేష్ యాదవ్, బత్తి రెడ్డి, అంకయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని మన్నవరం గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన బెల్ ప్రాజెక్టును తిరుపతి జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి. ఈ బెల్ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపిన బొజ్జల సుధీర్ రెడ్డి త్వరలో బెల్ ఫ్యాక్టరీని ప్రజలకు అందుబాటులోకి తెస్తానని ఉపాధి కల్పిస్తారని భరోసా ఇచ్చారు.

# మందు తాగి వాహనం నడిపితే ఇకపై జైలుకే

**- మద్యం తాగిన నలుగురు డ్రైవర్లకు జరిమానాతో పాటు జైలు శిక్ష**

**- ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ చారి ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 30 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ:10,000 చొప్పున మొత్తం 30 మందికి రూ: రూ.3,00,000 జరిమానా, అందులో నలుగురికి జైలు శిక్షగా తీర్పు చెప్పినారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తాగి వాహనం నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే.. అందులో మీ ఆత్మీయులు కూడా ఉండవచ్చు..మద్యం సేవించి వాహనం నడిపే ముందు ఒకసారి మీ ఆత్మీయుల గురించి ఆలోచించండని వారు తెలిపారు ,తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరు ను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్. అభినందించారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు

**వివరాలు తెలిపిన ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ చారి**

ఆటో డ్రైవర్లు: 1) పవన్ కుమార్,(31) తండ్రి చంద్రశేఖర్, వినాయక నగర్, తిరుపతి. కార్తీక్,(30), తండ్రి ముత్తు, లీలామహల్ సర్కిల్, తిరుపతి. అను వారికి మూడు రోజులు జైలు శిక్ష టు వీలర్ డ్రైవర్లు నరేష్ బాబు, (30), తండ్రి శివన్న, పీకే లేఅవుట్, తిరుపతి. 4) బాలాజీ,( 31), తండ్రి సురేష్ బాబు, రెడ్డి వారి పల్లి, కడప, అను వారికి రెండు రోజులు జైలు శిక్షగా విధించారు.



# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత : నగర కమిషనర్

**- నగరంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రధానంగా జన సంచారం ఎక్కువగా ఉండే మార్కెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం చర్చి వీధిలోని కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, స్థానిక దుకాణదారులతో కలిసి పారిశుధ్య పనులు చేశారు. మార్కెట్లో అపరిశుభ్రంగా ఉన్న గోడకు తెల్ల పెయింట్ వేశారు. అనంతరం కమిషనర్ కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ పరిసరాలను పరిశీలించారు. దుకాణాదారులతో మాట్లాడారు. దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేపలు మార్కెట్లో తనిఖీలు చేశారు. చేపలను నిల్వ చేయకుండా ఎప్పటికప్పుడు తాజాగా తప్పించుకోవాలని, దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు. మార్కెట్లో వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ శుభ్రంగా ఉంచాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మార్కెట్లో ప్రస్తుతం జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు తీరుపై ఆరా తీశారు. కాలువల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, సారిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకనాథం, నరసింహ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులారా ఇప్పటికైనా మేల్కొండి

**పలమనేరు మేజర్ న్యూస్ :** హిందువులారా ఇప్పటికైనా మేల్కొనండి అని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పలమనేరులో చేపట్టిన గోవింద దివ్య దానం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సిద్దయ్య, అన్నదాన ధర్మ కర్త డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, ఆర్య వైశ్య సంఘం నాయకుడు సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... శ్రీ వెంకటేశ్వర



స్వామి దేవస్థానం వద్ద బుధవారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం భారీ సంఖ్యలో రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ స్వచ్ఛందంగా వచ్చి ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇచ్చే లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనా శిక్షించాల్సిందేనని హిందువులు అందరూ కలసి పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. అదేవిధంగా పట్టణంలోని పురవీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి కీర్తనలు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ భక్తి పాటలు పాడుకుంటూ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీ నుండి చౌడేపల్లి, సదం, పులిచెర్ల, శ్రీనివాస మంగాపురం, తిరుమల మెట్ల వరకు,ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో హిందువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, పి జె సి బాబు, శివకుమార్, నరసింహులు, తాతయ్య, మురుగేష్, జగదీష్, సుదర్శన్ బాలాజీ, గణేష్, రవీంద్ర శెట్టి, లాయర్ రవి,మంజునాథ్, జనార్ధన్,ఆనంద్,హిందువులందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుడిపై భక్తి, హిందూ సంప్రదాయాలపై గౌరవం ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు

**-అలాంటి వ్యక్తినే టీటీడీ చైర్మన్‌గా నియమించాలి**

**- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి**



**తిరుపతి(ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** దేవుడిపై భక్తి, హిందూ సంప్రదాయాలపై గౌరవం ఉన్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు, ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడని, ఆయనకు భగవంతుడిపై భక్తి, భయం, గౌరవం, విశ్వాసం లాంటివి లేవని, అలాంటి వ్యక్తులనే పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్‌లుగా నియమించారని అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో తిరుమలను అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారని దుయ్యబడ్డారు.భక్తులు ప్రీతిగా స్వీకరించే శ్రీవారి అన్న ప్రసాదంలో నాసిరకం భోజనం వడ్డించారని, శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో కూడా జంతువుల కొవ్వును కల్తీ చేసి.. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు.వారి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 250 ఆలయాలపై దాడులు జరిగాయని తెలిపారు. కానీ ఏ ఒక్క చర్చిపై దాడి జరగకపోగా,చర్చి పాస్టర్లకు, మసీదు ఇమాం, మౌజాములకు ప్రతినెలా గౌరవ వేతనాలు ఇచ్చారని, అయితే హిందూ అర్చకులకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. దీనిని బట్టి చూస్తే.. హిందువులు అన్నా,హిందూ దేవాలయాల పైన జగన్మోహన్ రెడ్డికి ఎంత కక్ష ఉందో,ఎంత పక్షపాతం ఉందో అర్థమవుతుందన్నారు.తిరుమలను ఒక ప్రైవేటు సంస్థగా భావించి వ్యాపార కేంద్రంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం ద్వారా వచ్చే డబ్బును ఆ స్వామివారికే ఖర్చు చేయాలని,అలాగే రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో ఆలయాల నిర్మాణానికి ఖర్చు చేయాలి.అంతే తప్ప తిరుపతిలోని రోడ్లకు,డ్రైనేజీ కాల్వలకు స్వామివారి డబ్బు ఖర్చు చేయడానికి మీరెవరు అని ప్రశ్నించారు.ప్రపంచంలో ఏ మతానికి జరగని అన్యాయం ఒక్క హిందూ మతానికే జరిగిందని వాపోయారు. శ్రీవారి దర్శనానికి వచ్చే ఏ అన్యమతస్థుడైనా..ఆలయంలోకి ప్రవేశించక ముందు డిక్లరేషన్ పై సంతకం పెట్టాలనేది అనాదిగా వస్తోన్న సాంప్రదాయమన్నారు. అలాంటిది 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి..ఏనాడూ అలా చేయలేదని, చైర్మన్గా ఉన్న వైవి.సుబ్బారెడ్డి కానీ, ఆ తరువాత వచ్చిన భూమన కరుణాకర్ రెడ్డి గాని ఆయన దగ్గర ఎందుకు సంతకం చేయించలేకపోయారని నిలదీశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో గతంలో ప్రతి ముఖ్యమంత్రి సతి సమేతంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చేవారు. అయితే..ఒకప్పుడు జగన్ తండ్రి వైయస్సార్ కానీ, తాజాగా మాజీ ముఖ్యమంత్రి జగన్ గానీ అలా చేసిన సందర్భం ఒక్కటి కూడా లేదని అన్నారు.పురాణాల్లోకి వెళితే.. సాక్షాత్తు శ్రీరాముడు అశ్వమేధ యాగం చేసినప్పుడు అందుబాటులో సీతాదేవి లేని కారణంగా,పండితుల సూచన మేరకు..బంగారంతో తయారు చేయించిన సీతాదేవి విగ్రహాన్ని తన పక్కన ఉంచుకుని ఆ యాగాన్ని పరిపూర్ణం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హిందూ మతం గౌరవించపడాలన్న, హిందూ ఆలయాలు పరిరక్షించబడాలన్న, హిందూ ధర్మాన్ని రక్షించాలన్న.. ఆ శక్తి ఒక్క దైవభక్తి గల చంద్రబాబు నాయుడుకే సాధ్యమని స్పష్టం చేశారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో టీటీడీ పాలకమండలి సభ్యులుగా నేర చరితులను,లిక్కర్ డాన్లను,భూ కబ్జాదారులను జగన్ నియమించారు. అలాకాకుండా..ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చైర్మన్‌గా కానీ, బోర్డు సభ్యులుగా కానీ భగవంతునిపై భక్తి,విశ్వాసం,గౌరవం ఉన్న వారిని మాత్రమే నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ స్థాయి పోటీలలో పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడలలో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో ఎస్. ధనుష్ పదోవ తరగతి విద్యార్థి షాట్ పుట్, విభాగంలో, హెచ్ సౌమ్య పదవ తరగతి విద్యార్థిని 100 మీటర్ల పరుగుపందంలో, విజయ్ ఏడోవ తరగతి విద్యార్థి చదరంగంలో మరియు ఎన్. నిఖిత– పదో తరగతి విద్యార్థిని బ్యాడ్మింటన్ నందు ఎంపికైనట్లు పి ఈ టి విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల డిజిఎం కొండలరావు, ఏజీఎం ఫణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్ ,పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జోనల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏవో నరేష్, ఏడి ప్రదీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీలు పట్టివేత

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** ఆక్రమంగా గ్రాండ్ లారీల్లో తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప కార్వేటినగరంఎస్ ఐ రాజ్ కుమార్ వారి సిబ్బందితో సురేంద్రనగరం పంచాయతీ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తూ వుండగా 5 గ్రానైట్ లోడ్ కలిగిన లారీలు ఓవర్ లోడ్ కలిగి ఎటువంటి రికార్డ్స్ లేకుండా వయా పల్లిపట్టు మీదుగా చిత్తూరు కు వెళ్తూ వుండగా, వాటిని సీజ్ చేసి పై అధికారుల ఆదేశాల మేరకు వాటిపై తగిన చర్యలు తీసుకోవలసినదిగా చిత్తూరు మైన్స్ వారికి లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ సదరు గ్రానైట్ లోడ్ కలిగిన లారీలను మైన్స్ వారికి అప్పగించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# జడ్పీ సీఈఓను కలిసిన చిట్టిబాబు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నూతనంగా జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ నాయుడుని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు బుధవారం కలిసారు .జడ్పీ సీఈఓ కు అభినందనలు తెలుపుతూ సన్మానించి సత్కరించారు.

# గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం గుడిపల్లి మండలంలో ఉదయం బెగ్గిలపల్లి, మధ్యాహ్నం శెట్టిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో, ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో నిర్వహించారు. అందులో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు , తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ అందులో వాడే కషాయాలు, ద్రవ,ఘన జీవామృతం వాటి తయారీ పద్ధతులను, మట్టి నమూనా తీసే పద్ధతులు చేసి చూపించడం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖ, మరియు రైతులకు సంబంధించిన ఇతర శాఖల ద్వారా అమలయ్యే పథకాలు, ఆ శాఖలలో ఉండేటటు వంటి నూతన సాంకేతిక పద్ధతులు గురించి రైతులకు తెలియజేసి, రైతులతో చర్చ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను శ్రీకాళహస్తి శాసన సభ్యులు సతీమణి తెలుగుదేశం నాయకురాలు బొజ్జల రిషితా రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. సందర్భంగా అన్ని వార్డులలో విజిట్ చేసి అక్కడ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన యంత్రాంగం కావాల్సిన సామాగ్రిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే కాలంలో ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

**- పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి డిమాండ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిడిపి, జనసేన, బిజెపి కూటమి 2024 ఎన్నికల్లో ప్రజల ఓట్ల కోసం సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి గద్దె ఎక్కారని నేడు వాటిని మరచి కుర్చీలపై నిద్రపోతున్నారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి మండి పడ్డారు. ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ పట్టించుకోలేదని దానిని అమలు చేసే వరకు ఎన్డీఏ కూటమిని నిద్రపోనివ్వమని ఆయన హెచ్చరించారు. పీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షతన థాలీ బాజావో నినాదంతో చేతిలో ప్లేట్లను పట్టుకుని వాయిస్తూ దాదాపు రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా పరిధి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు 300 మందికిపైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ ఈద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం మరిచిపోయినట్లున్నారని విమర్శించారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన నేతలు హామీలు అమలు చేయకనే సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ హామీలు అమలు చేసేంతవరకు ఎన్ డి ఏ కూటమినేతలను నిద్రపోనివ్వమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గురవం బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఎన్డీఏ కూటమినేతలు దగా చేశారని మండిపడ్డారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ అధికారిక అందజేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఎస్సీ విభాగం జిల్లా మాజీ అధ్యక్షులు చిత్తూరు శివ శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సింధుజ, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్య దర్శి భారతి, మాజీ జిల్లా అధ్యక్షురాలు మునిసా బేగం, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయులు, పిసిసి ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి గోపి గౌడ్, చంద్ర గిరి నాయకులు లోకేశ్వర్ రెడ్డి, కళిందర్, శ్రీకాళహస్తి నాయకులు దామోదర్ రెడ్డి, నాని, సూళ్లూరుపేట నాయకు లు వెంకటాచలపతి, పుత్తూరు నాయకులు భాగ్యరాజ్, బీసీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, కార్మిక పక్షపాతి కందాటి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సేవా దృక్పథంతో పేద మహిళలు, కార్మిక వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం శ్రమించుటమే కాక ఎందరోకో రాజకీయ భవిష్యత్తు కల్పించి ఆదరించిన ఘనత మున్సిపల్ మాజీ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి దేనని పలువురు కొనియాడారు. కందాటి శంకర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి వద్ద పేదలకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుమారులు కందాటి సురేష్ రెడ్డి, కందాటి మిథున్ రెడ్డి, అభిమానులు బిజీ కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, జె డబ్ల్యూ విజయ్ కుమార్, తిరుమల టిడిపి అధ్యక్షులు తిరుమల రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్లు దొడ్డ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి,అమ్ములమ్మ, లలితమ్మ, సత్యవతి, చుక్కల దాము పాల్గొని శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 2000 మంది పేద ప్రజలకు అన్నదానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో పేదో మహిళలకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారని తెలియజేశారు. నేడు ఆయన లేక



పోయినా ఆయన ఆలోచనలు ఆశయాలను పాటిస్తూ నమ్మిన పేద మహిళలకు యువతకు పార్టీపరంగా తమండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు తామే ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి అభిమానులు పాత గుంట గిరి, కే సుబ్రహ్మణ్యం, నారాయణ, అంబురు సింధుజ, లక్ష్మి, పార్వతమ్మ, రామచంద్రారెడ్డి, మల్లెపూల బాల, మనీరెడ్డి, విజీ శ్యామలమ్మ, కెఎస్ లత, తరుణ, సరోజమ్మ, గీత, సరళమ్మ, టిడిపి నాయకులు కార్యకర్తలు, శంకర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని పెద్దపంజాణి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండల కేంద్రంలో మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటరమణ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యిందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటరమణ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ఆశయాలతో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ముందుకు నడిపించాలని, భారతీయ జనతా పార్టీలో మంచి కార్యకర్తలు చేరాలని, పార్టీని అభివృద్ధి చేయాలని చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్ర్యమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నక్క రామచంద్రయ్య, కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ జిల్లా కన్వీనర్ పగడాల ప్రభాకర్, లింగాపురం సుబ్రహ్మణ్యం, దిన్నెపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పేడు మండలం పల్లం హాస్టల్లో తనిఖీ

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి బుధవారం పల్లం ఎస్సీ హాస్టల్‌ను ఏర్పేడు ఎంఈఓ 2 ఏ దయాకర్ సందర్శించడం జరిగింది. వంటగది. హాస్టల్ పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు, కిచెన్ గార్డెన్ ఆదర్శంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది రవి పాల్గొన్నారు.

# జిల్లాలో గాలికుంటు వ్యాధి టీకాలు పూర్తి : జాయింట్ డైరెక్టర్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లాలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేపించి 96 శాతం పూర్తి చేసినట్లు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం ప్రభాకర్ తెలిపారు. బుధవారం మండలంలోని వెదురు కుప్పం పశుసంవర్ధక శాఖ ఏడి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ క్రమంలో జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ పేయ దూడలకు మొదటి దశలో 90 శాతం టీకాలు వేయించే కార్యక్రమం పూర్తయిందన్నారు. మేకలు, గొర్రెలు లో వ్యాపించే పౌరుడు వ్యాధి నివారణ టీకాలను పూర్తి చేసినట్లు జాయింట్ డైరెక్టర్ వివరించారు. జిల్లాలో 75 శాతం గడ్డి విత్తనాలను సబ్సిడీ రూపంలో రైతులకు అందించి 95 శాతాన్ని సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులకు సమీకృత దాన క్రింద రైతు సేవా కేంద్రాల వారిగా తొమ్మిది వందల మెట్రిక్ టన్నుల దాణా అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే జిల్లాలోని రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని రైతులకు గడ్డి కత్తిరించే పరికరాలు 500 అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలియజేశారు. జిల్లాలోని మండలాలకు ఒక్కొక్క మండలానికి 25 గోకులాలు మంజూరయ్యాయని, వీటిని త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలానికి అదనంగామరో 25 గో కులాలు అవసరమని నివేదికలు తయారు చేశామని, త్వరలో మంజూరు కానున్నట్లు వివరించారు. జిల్లాకు 1500 గోకులం షెడ్లు రైతులకు త్వరలో అందనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడి రూపసుందరి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే ఈ ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స, స్వల్ప చికిత్సలకు వీలుగా ఉండేందుకు ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని అత్తూరు పంచాయితీ లో ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రతి పేదవారికి నాణ్యమైన వైద్యం అందించాలన్న టీడీపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వ నిబద్ధతను ధృవీకరిస్తూ, ఆసుపత్రులు జీవితాధార దేవాలయాలుగా కీలక పాత్ర పోషిస్తాయని, అతి త్వరలోనేఆరోగ్య కేంద్రంలో హైటెక్ టెక్నాలజీని ఉపయోగించి వైద్య సేవలకు ప్రయత్నిస్తానన్నారు. పేదలకు అందించే వైద్య సేవల విషయంలో అన్ని వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతూ మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే గడిచిన ప్రభుత్వంలో ఈ ఆరోగ్య కేంద్రంలో మందులపై కూడా అనేకమైన అవకతవకలు జరిగాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, అధికారులు,టిడిపి మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మునిస్వామి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సతీష్ ధావన్‌కు ఘన నివాళి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ప్రముఖ శాస్త్రవేత్త స్వర్గీయ ప్రొఫెసర్ సతీష్ ధావన్ జయంతిని బుధవారం షార్‌లో ఘనంగా జరుపుకున్నారు , శ్రీహరికోటలోని జీరో పాయింట్ వద్ద ఉన్న సతీష్ ధావన్ విగ్రహానికి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ చేతులు మీదుగా పూలు వేసి ఆయనకు ఘనంగా నివాళి సమర్పించారు,అలాగే షార్ హాస్పెటల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 123 మంది రక్తదానం చేశారు. సూళ్లూరుపేట లోని సతీష్ ధావన్ మెమోరియల్ హాస్పెటల్ లో కూడా సతీష్ ధావన్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళిసమర్పించారు. ఈ కార్యక్రమాలలో షార్ కు చెందిన అస్సోసియేట్ డైరెక్టర్, కంట్రోలర్, డిడిలు, ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కార్వేటి నగరంలో దీన దయాల్ జి ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమంను మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీన దయ ఉపాధ్యాయ భారత్ మాత ముద్దుబిడ్డ, ఏకాత్మ మానవ వాదం ప్రసవించిన సమాజంలో అట్టడుగునా ఉన్న వ్యక్తి ప్రభుత్వ పథకాలను మొదటి ప్రయోజనాలు చేకూరాలని భావనను రూపొందించిన వ్యక్తిగా కొనియాడారు, కుమార్ రాజు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరింపజేసిన బిజెపికి గట్టి పునాదులు వేసిన దర్శకుడు పండిత్ దీన దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ రోజున ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్‌లను ప్రతి కార్యకర్త 88 00 00 20 24 నెంబర్‌కి మిస్సేడ్ కాల్ ఇవ్వవలసిందిగా, బిజెపి సభ్యులుగా చేరమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమనకు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన వైకాపా నాయకులు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల ఎస్సై కె.స్వప్నను వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి స్వీట్లు అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పేదవారికి, సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కర్ర బల్లవోలు సర్పంచ్ ఎల్లా సురేష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బట్టా పృథ్వీ కుమార్ యాదవ్, నాయకులు పరంగి ప్రసాద్, బట్టా అనిల్ కుమార్ యాదవ్, పూసలకుమార్ నాయుడు, చిట్టేటి తిరుపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో అంతర్జాతీయ వెబ్‌నార్




**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా, ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, సంయుక్తంగా "సిములేషన్ ఇన్ ఫార్మసీ ఎడ్యుకేషన్ టు ఎన్హాన్స్ ఎక్స్పీరియెన్షల్ లెర్నింగ్" అనే అంశంపై బుధవారం అంతర్జాతీయ వెబ్‌నార్ నిర్వహించారు. ఈ వెబ్‌నార్ లో దుబాయ్ ఫార్మసీ దుబాయ్ ఫార్మసీ కాలేజ్ ఫర్ గర్ల్స్, క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ మిర్జా ఆర్. బెయిగ్ ఆన్లైన్ ద్వారా పాల్గొని ప్రసంగించారు. ఔషధ విద్యా పాఠ్యక్రమాల్లో సిమ్యులేషన్ పద్ధతులను ఎలా సమ్మిళితంచాలో తన అనుభవాలను పంచుకున్నారు. వివిధ సిమ్యులేషన్ పరికరాలు, కేస్ స్టడీస్ సాంకేతికతలను ప్రదర్శించి, ఔషధ విద్యా భోధనలో వాటిని ఎలా అనుసంధించాలో వివరించారు. వెబ్‌నార్ కో ఆర్డినేటర్లు ప్రొఫెసర్ ఎస్. జోష్నా రాణి, హెడ్, ప్రొఫెసర్ వై.ఇందిరా ముజిబ్, మెంబెర్, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మాట్లాడుతూ పాల్గొన్న వారి నుండి అందిన ప్రతిస్పందన విశేషంగా సానుకూలంగా ఉందన్నారు. ఔషధ విద్యలో సిమ్యులేషన్ సమ్మిళితం చేయడం, భవిష్యత్తు ఔషధ నిపుణులను అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సేవల అవసరాలను తీర్చడానికి సిద్ధం చేయడానికి అనివార్యమన్నారు. ప్రొఫెసర్ నాగరాజు, ఈ వెబ్‌నార్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమకాలీన ఫార్మసీ రంగంలోని విద్యా విధానాలను ప్రతిబింభించిందని, భవిష్యత్ వెబ్‌నార్లలో ఆరోగ్యసేవల్లో నూతన విద్యావ్యూహాలపై దృష్టి సారిస్తారన్నారు.

## విజయవాడ వరదబాధితులకు రూ.2 లక్షల విరాళం..



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం గూడూరు రెండవ పట్టణం కు చెందిన 4వ క్లస్టర్ ఇన్ ఛార్జ్ బిల్లు చెంచు రామయ్య, 18వ యూనిట్ ఇన్ ఛార్జ్ అబ్దుల్ రహీం, 15వ యూనిట్ ఇన్ ఛార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు ఆరికట్ల మస్తాన్ నాయుడు లు కలిసి గూడూరు పట్టణ బిసి కాలనీలో ప్రజావేదిక కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ లక్ష రూపాయలు చెక్కును విజయవాడ వరద బాధితులకు విరాళంగా అందజేచారు. ఇందిరానగర్, జానకిరాంపేట మాళవ్య నగర్ దిగువ వీరారెడ్డిపల్లి పల్లి నరసింగరావు పేట, బిసి కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ఎగువ వీరారెడ్డి పల్లికి చెందిన ఎస్.సి. ఉద్యోగులు కలసి ఈ విరాళాన్ని అందజేరిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, నిమ్మకాయలు నరసింహులు, హరిబాబు,శంకర్ నాయుడు, కేశవ్ నాయుడు, అశోక్ నాయుడు, రమేష్ నాయుడు, లక్ష్మణ్ రావు, ఆరీఫ్, నూనె వాసుయాదవ్, మురళీ నాయుడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెందోడు, కాంద్ర గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖలైన ఉద్యాన, పశు, మార్కెటింగ్ శాఖలకి సంబంధించిన ఉన్నత అధికారులు పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను గూర్చి వివరించారు. మండల వ్యవసాయ అధికారి, గూడూరు వి. రమేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆవశ్యకత , రబీ పంటల సాగు యొక్క యాక్షన్ ప్లాన్‌ను తెలియజేశారు. పి.ఎం కిసాన్ సిసిఆర్‌సి యొక్క విధి విధానాలు, ఉపయోగాలు గురించి తెలిపారు. పశు వైద్య అధికారి డా: సుదర్శన్ మాట్లాడుతూ పశు భీమా యొక్క మార్గదర్శకాలు, ఉపయో గాలు అలాగే యంజియన్. ఆర్‌జియస్ పథకం ద్వారా మినీ గోకులాల నిర్మాణం గురించి అలాగే, పశవులలో వచ్చే జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ అధికారి కార్తీక్ ,ఉద్యాన శాఖ లో అమలవుతున్న వివిధ రకాల పథకాల వివరాలు తెలిపారు. ఎన్ఎంఇఓపి పథకం కింద ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గూడూరు మండల అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర రాజు , కాంద్ర, వెందోడు గ్రామ నాయకులు , వ్యవసాయ సహాయకుడు యన్. చక్రి, ఎహెచ్ఎకె. శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారికి సత్కారం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా రవాణా శాఖ అధికారిగా ఇటీవల బాధ్యత చేపట్టిన మురళీ మోహన్‌ను రాష్ట్ర రవాణా శాఖ సభ్యుడు సునీల్ చక్రవర్తి బుధవారం మర్యాద పురంగా కలిసి శాల వుతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో ఆయనతోపాటు సీనియర్ ఇన్‌స్పెక్టర్ వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఉచిత పంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మునిసిపల్ కార్మికులకు లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యం లో బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, పి ఈ ఎస్ హాస్పిటల్, శాంతి డెంటల్ క్లినిక్ చే ఉచిత మెగా వైద్య శిబిరం, ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా కుప్పం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 140 మంది మునిసిపల్ కార్మికులకు ఇంతటి మంచి కార్యక్రమాన్ని సహకరించిన బిఆర్‌డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డా. బిఆర్. సురేష్ బాబుకి పి ఈ ఎస్ హాస్పిటల్ చైర్మన్ డా. దొరస్వామి నాయుడుకి, శాంతి డెంటల్ క్లినిక్ డా. సుదర్శన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిదంగా డా.బి ఆర్ . సురేష్ బాబు మాట్లాడుతూ నిత్యం శ్రమించే పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యకరమైన సేవచేయడం, మందులు అందించడం చాల ఆనందంగా ఉందన్నారు. అదివేదంగా పారిశుధ్య కార్మికులకు ఉచితంగా డెంటల్ కిట్ డా. సుదర్శన్ అందించారు. లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా. మహేష్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన కమీషనర్ శ్రీనివాస రావు మరియు వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిదంగా ఈ వైద్య శిబిరానికి పాల్గొన పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ చే భోజనాలు అందించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధక్యులు సోమశేఖర్ , సెక్రటరీ సెంథిల్ కుమార్, కోశాధికారి చరణ్, సభ్యులు సెల్వం, శివ తేవర్, మతిన్, బాలాజీ, హర్ష, కౌన్సిలర్లు దాము, జాకీర్, సురేష్, సురేష్ కుమార్, జగన్, స్థానిక నాయకులూ ఆర్ ఆర్ రవి, కన్నన్, బాబు, ఉమాపతి, పొన్నుస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తమ కుమార్తెకు ప్రాణభిక్ష పెట్టండి

**- దాతలకు ఓ తల్లిదండ్రుల వేడుకోలు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** బోన్ మారో కేన్సర్‌తో గత మూడేళ్లగా బాధపడుతున్న తమ కుమార్తె అక్షయకు మనసున్న దాతలు ముందుకొచ్చి, వారి సహాయం అందజేసి ప్రాణభిక్ష పెట్టాలని పిచ్చాటూరు మండలం,గోవర్ధనగిరి పంచాయతీ,ఓబుల రాజు కండ్రిగ గ్రామానికి చెందిన మస్తాన్,సంగీత దంపతులు చేతులెత్తి కన్నీటితో వేడుకున్నారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తమ బిడ్డకు మొదట సిమ్స్, రుయా హాస్పిటల్లో చికిత్స చేయించామని, అక్కడి వైద్యులు ఇక్కడ కుదరదని చెప్పి.. వేలూరు సీఎంసి హాస్పిటల్ కు రెఫర్ చేశారని, తమ బిడ్డను కాపాడేందుకు సిఎంసిలో ట్రీట్మెంట్ ఇప్పించడానికి తమ ఆస్తులమ్మి, ఇతరుల దగ్గర అప్పు చేసి ఇప్పటివరకు 14 లక్షలు ఖర్చు చేశామన్నారు. ఇంకా రూ.20 లక్షలు పైగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలుపారని, కూలి పని చేసుకునే తాము వైద్యానికి రూ.20 లక్షలు పెట్టుకునే స్తోమత లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ మొర ఆలకించి తమకు సాయం చేయాలని వేడుకున్నారు. వైద్య ఖర్చు కోసం దాతలు సాయం చేసేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నెంబర్ 388 910 51129,ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్ 0016530, పిచ్చాటూరు బ్రాంచ్ కు పంపాలన్నారు. ఇతర వివరాలకు 9666256162, 702235994 నంబర్లను సంప్రదించాలని అభ్యర్థించారు.



# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి అనూహ్య స్పందన

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**
**సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువు చేస్తున్నాం**
**చిత్తూరు పార్లమెంటు సభ్యులు ప్రసాదరావు**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తవడంతో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు అన్ని ప్రాంతాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణం స్పందించి, అధికారుల పరిష్కార మార్గాలను చూపుతూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం జీడినెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, తిరుమలయ్యగారిపల్లెలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు తిరుమలయ్యగారిపల్లెకు చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, అధికారులు, వెదురు కుప్పం మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, మాజీ కార్యదర్శి మురళీమోహన్, టిడిపి జిల్లా కార్యదర్శి తలారి రెడ్డెప్ప, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కిషన్ బాబు, పార్లమెంట్ యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, పెనుమూరు మండలాధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, కార్వేటి నగరం మండల అధ్యక్షులు చంగల్రా యాదవ్, నాయకులు రవి భాస్కర్ అశోక్ ఈశ్వర్ జీవన్‌రెడ్డి చాణిక్య, మోహన్ మురళి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా,తాతలకు నెలకు రూ.4వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6వేలు అందిస్తున్నామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామన్నారు. చిత్తూరు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ఈనెల 26న చిత్తూరు జిల్లా కేంద్రంగా డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీన్ని జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడుతున్న ఇది మంచి ప్రభుత్వమేనని ఆయన కొనియాడారు. ప్రజలు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.




# అప్పుల ఏపీని అభివృద్ధి వైపు నడిపిస్తున్న బాబు : నెలవల

**పునబాకలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం**
**ఎమ్మెల్యే డా. నెలవల విజయ్‌శ్రీకి అపూర్వ స్వాగతం**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పునబాక గ్రామ పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ముఖ్యఅతిథులకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగు పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్, మాజీ మంత్రి పరసారత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ వంద రోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థికసంఘం నిధులు జమచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిందని, ఒక్కో హామీని వడివడిగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దుచేయడం, మెగా డిఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులకు సత్వర సహాయక చర్యలు చేపట్టారన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసు కొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరశీలకులు కొండల్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్రప్రసాద్ రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు మురళీకృష్ణా రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి, స్వర్ణముఖి ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, సర్పంచ్ సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లాఅధ్యక్షులు కందమూడి శివకుమార్, టీడీపీ నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు మల్లిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, దువ్వూరు రాకేష రెడ్డి, సిద్దలయ్య నాయుడు, నాయుడు, రవి కుమార్, శేఖర్‌నాయుడు, మురళినాయుడు, ప్రసాద్ నాయుడు, నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య, నర్రావుల మోహన్ నాయుడు, సురేష్, కాంద్రా రమణయ్య, మారాబత్తిన గురవయ్య, ఉదయ్ నాయుడు, నరేంద్ర, మేకపిల్ల వెంకటేష్, మేకపిల్ల రవి, మెరుమ్ చంద్ర, నాయకులు లోకేష్ నాయుడు, యాగని బెన్నీ, పునబాక పోలయ్య,తాళ్ల రెడ్డి శ్రీనివాసులు,మూరతొట్టి మురళి, పునబాక హరి, కుమార్ గాంధీ పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కిలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రావారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# పండిట్ దినదాయల్ ఉపాయదయ జయంతి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు పట్టణం లోని నరసింగరావు పేట లోని బీజేపీ కార్యాలయం లో పండిట్ దినదాయల్ ఉపాధ్యాయ జయంతి.సమాధార్భంగా అయినా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు.పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ. మధుర జిల్లాలోని నాగ్లా చంద్రబాన్ గ్రామంలో జన్మించారు తండ్రి భగవతీ ప్రసాదు ఉపాధ్యాయ, తల్లి రామ్ ప్యారి. గొప్ప దర్శకుడు, ఆదర్శ కర్మయోగి, విలక్షణమైన ఆలోచన పరుడు, శ్రీకృష్ణుడు జన్మస్థలము మధురలో జన్మించారు. ద్వాపర యుగములో శ్రీకృష్ణుడు, కలియుగములో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ, ఒకే ప్రాంతంలో జన్మించటం మన భారతదేశ ప్రజల అదృష్టం. దీన దయాల్ గారి జాతకం చూసిన తన తండ్రి భగవతీ ప్రసాద్ ఉపాధ్యాయ తన కుమారుడు గొప్ప ప్రతిభావంతుడు అవుతాడని తెలియపరిచారు. దీన దయాల్ చిన్నతనములో అందరూ దీనా అని పిలిచేవారు, చదువులో అత్యంత ప్రతిభావంతుడు, చిన్న వయసులో తండ్రి, తల్లి, సోదరుడు అందరూ మరణించారు. తను స్వగ్రామంకు దూరంగా ఉన్న అమ్మమ్మ, తాత ఇంటిలో ఉండేవారు కొంతకాలానికి తాత కూడా మరణించారు. చిన్న వయసులో అనేక కష్టాలు ఎదుర్కొని ధైర్యముగా ప్రతి సమస్యను సులువుగా ఎదుర్కొన్నారు. తన ఆశయానికి అనుగుణంగా అనుకున్న కార్యాలను నెరవేర్చే దశగా ముందు అడుగు వేసేవారు ఆ క్రమంలోనే దేశం కోసం తన సర్వసము సమర్పించారు. దీన దయాల్ సిటీలో కళ్యాణి హైస్కూల్లో పదవ తరగతి మొదటి ర్యాంకులో ఉత్తీర్ణులు అయినారు. సిటీలోనే మహారాజు కళ్యాణ్ సింగ్ బంగారు పతాకార సత్కరించి 250 రూ నగదును పురస్కరించారు. ప్రతినెల పది రూపాయలు స్కాలర్షిప్ ఇచ్చేవారు. ఇంటర్మీడియట్ బిలారులోని బిర్లా కాలేజీలో చేరి అన్నీ పరీక్షలలో ప్రథమ స్థానం పొందారు, కాన్పూర్లో సనాతన కాలేజీలో బి ఏ ఫస్ట్ ర్యాంకులో పూర్తి చేసినారు సమాధి హితానికి ఆయన పడే తపన జాతీయ వాదానికి మారేందుకు దోహదం చేసిందని భావించవచ్చు, 10 12 సంవత్సరాల వయసులో ఇంటిలో దొంగలు పడ్డారు ఉన్నవారి ఇళ్లలో పడి దోచుకోవటం మంచిదే కానీ లేనివారిలలో పడి దోచుకోవటం కరెక్ట్ కాదు, ఆయన మాటల విన్న



దొంగలు వెనుతిరిగివెళ్ళిపోయారు. 1937 కాన్పూర్లో ఆర్ఎస్ఎస్ తో పరిచయం ఏర్పడినది. అక్కడే ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవరావు బలిరావు బగ్డే వారితో పరిచయం చేసుకున్నారు ఎంఏ ఆగ్రాలో మొదటి సంవత్సరము పూర్తి చేసి రెండవ సంవత్సరంలో సోదరికి అనారోగ్య కారణాల వలన చదువు మానాల్సి వచ్చింది. సివిల్స్ లో ఉత్తీర్ణుడై ఉద్యోగము చేయుటకు ఇష్టం లేక ఆ అవకాశాన్ని వదులుకున్నారు. 1939లో మొదట వర్ష శిక్షణ, 1942లో రెండవ వరుస శిక్షణ తీసుకున్నారు. 1942 నుంచి ప్రచారక బాధ్యత వహించి గొప్ప నిష్టతో వ్యవహరించారు. దే శ విభజన వ్యతిరేకించారు, మాసపత్రిక రాష్ట్ర ధర్మ, వారపత్రిక పాంచ్ జన్యం, ఆర్గనైజర్ పత్రికలను నడిపేవారు. 1958 అక్టోబర్ 21వ తేదీన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో సంఘ చాలక్ పరమ పూజ్య గురూజీ శ్రీ గోల్వాల్కర్ ముఖ్యమైన ప్రచార బాధితులు కల్పించారు. ఆ సమయంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ దీన దయ్యాల ఉపాధ్యాయ గురించి మాట్లాడుతూ ఇద్దరు దీన దయ ఉపాధ్యాయులు ఉన్నట్లు అయితే ఈ దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేస్తాను అని చెప్పారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తర్వాత అనంతకాలంలోనే సంఘటన మహామంత్రి అయినారు. జాతీయత, అభివృద్ధి, దీన దయాల్ గారి ద్యేయము, తను అనుభవాలు, ఆసియాలో ఏకాత్మ మానవతావాదాన్ని జన సంఘ సిద్ధాంతముగా ప్రకటించారు. ఏకాత్మ మానవతా దర్శనం, అంత్యోదయ దేశ పున నిర్మాణంలో ముఖ్యమైనది. స్వాతంత్రం తరువాత జాతీయ వాదం, దేశ సమగ్రత అభివృద్ధి పట్ల సరైన దిశ కొరవడినిది. అందుకే తాను నమ్మిన ఏకాత్మ మానవతా వాదాన్ని ప్రస్తావించారు. పాశ్చాత్య విజ్ఞానం, సామ్రాజ్యవాదం, భారతీయ సంస్కృతి ని దెబ్బ తీసే విధానాన్ని వ్యతిరేకించారు. ఏకాత్మ మానవతావాదము ద్వారా వ్యక్తి కుటుంబం, సంఘం, దేశం ,మానవత్వం వేరు వేరు కాకుండా ఒకే సూత్రంలో ఇమ్ముడుతాయని సూచించారు. దీని అఖండ మండలాకారంలో ఒకే సూత్రంలో విశదీకరించారు. ఈ విధముగా మానవ కళ్యాణం, దేశ పునర్నిర్మాణం, సాధ్యమవు తుందని చెప్పారు. సామ్యవాదం, వ్యక్తి విధానం, లౌకికవాదం, పూజ్యవాదం లాంటి పశ్చిమ దేశా సిద్ధాంతాలతో భారతదేశ సంపూర్ణ వికాసం కాదని చెప్పారు. వీటి అన్నిటికీ ప్రత్యాయనం ఏకాత్మ. మానవతావాదం అని స్పష్టం చేశారు. దీనిలోజాతి,సాంప్రదాయత, వర్ణం ప్రాంతానికి ఎలాంటి ప్రాధాన్యత లేదు. భూమి మాత, చంద్రుడు మామ, పర్వతాల దేవతలు, నది గది వసుదైక కుటుంబం గా ఉండాలని సూచించారు. 1966 క్యాలికేట్ సమావేశంలో జన సంఘ అధ్యక్షులుగా దీన దయాల్ ఉపాధ్యాయుని ప్రకటించారు. దురదృష్టవశాత్తు 19 68 ఫిబ్రవరి 11న లక్నో నుండి పాట్నానికి వెళ్లే రైళ్లు దిగి వెళుతున్నప్పుడు ఒక ప్లాట్ఫారం మీద చనిపోయి ఉన్నారు అంటే చంపబడ్డారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏ విధముగా బలిదానం చేశారు అదేవిధంగా దీన దయ్యాల ఉపాధ్యాయ చంపించారు గత కాంగ్రెస్ ప్రభుత్వములో హిందూయిజం పూర్తిగా మట్టికరిపించాలని అప్పటి దేశాన్ని పరిపాలించిన నాయకులు కంకణం కట్టుకున్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నగర అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, ఉపాధ్యక్షులు జీవీ నాయుడు , ప్రధాన కార్యదర్శులు.. శ్రీనివాసరావు, ఈరు బోయిన వెంకటేష్ యాదవ్, తిరుపతి పార్లమెంటు జిల్లా బిజెపి సెక్రటరీ బిందు రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ కుంటా నరేంద్ర, నగర యువమోర్చా అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస రావు, నగర్ ఓబిసి అధ్యక్షులు కటికల సురేష్, జానకిరాంపేట బూత్ అధ్యక్షులు వాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకునికి మాజీ ఏఎంసీ చైర్మన్ పరామర్శ



**ఓజిలి, మేజర్ న్యూస్:** మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన సర్పంచ్ పిండుకూరు మౌనిక రెడ్డి భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిండుకూరు మధుసూదన్ రెడ్డిని నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్సిపి నాయకులు పై దాడులు చేయడం సరికాదన్నారు. రాజకీయాల్లో హుందాతనంగా పనిచేసే గ్రామాభివృద్ధికి పాటుపడాలే కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై దాడులు చేస్తే భయపడతారు అనుకోవడం మూర్ఖత్వంగా ఉంటుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పార్టీ అధినాయకత్వం అండగా ఉంటుందన్నారు. ఈయన వెంట నాయకులు మత్యాలురెడ్డి తదితరులు ఉన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్న్యూస్:** శివాలయం వీధిలో చెందిన మునిమందడి, 3,వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యు లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సురేష్, ఆదిత్య అల్లుడు నరేష్ కూతురు సుజాత, వృద్ధులు పాల్గొన్నారు.



## పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శ్రీకాళహస్తి పాత బస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పాల్గొని పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి శ్రేణులకు. ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి జయంతివేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ..పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఆయన ఓ పాత్రికేయుడిగా పలు సంఘసంస్కరణలు తీసుకొచ్చారని,ఆయన రచించిన సిద్ధాంతాలనే ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టత కొరకు పాటుపడుతున్నారని, ఆయన కన్న కలలను నెరవేర్చే దిశగా నేడు ప్రధాని నరేంద్ర మోది ఆయన ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజలకు సంక్షేమాలను అందజేస్తున్నారని తెలియజేశారు.



## భారతదేశ స్ఫూర్తి ప్రదాత సీతారాం ఏచూరి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతదేశ వామపక్షవాది. సిపిఎం కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తి ప్రదాత భావి తరాలు అధ్యయనం చేయాల్సిన పుస్తకం. ఎర్ర సూరీడు, మరణమే లేని అరుణ తార. మతోన్మాదులు సింహ స్వప్నం. కమ్యూనిస్టు ఉద్యమాలు దిక్సూచి అంటూ వక్తలు కొనియాడారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల కతీతంగా పలువురు నాయకులు ఏచూరి సంతాప సభలో పాల్గొని అరుణాంజలి ఘటించారు. ఏచూరి అమర్ రహే అంటూ నినదించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఏచూరి జీవితం నిత్య స్ఫూర్తి అంటూ కొనియాడారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకే కాదు యావత్ భారతావనికి, ప్రపంచానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందన్న రోజుల్లో సోషలిజం అజేయం..శాస్త్రీయమంటూ అంతర్జాతీయ వేదికల్లో నినదించిన ధీరోత్తముడని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీనే ఎదురించిన వ్యక్తి అని గుర్తు చేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, పార్లమెంటేనియన్గా మతోన్మాదం, దోపిడీ వ్యవస్థలపై తిరుగుబావుటా ఎగరేసిన అసలైన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని



కితాబిచ్చారు. నేటి తరం సెక్యూలర్ వాదులమంతా ఏచూరి ఆశయాల వారసులుగా మెలుగుదామంటూ పిలుపునిచ్చారు. ఏచూరి ఆశయాల సాధకులైన కామ్రేడ్ల బాటలో తాము కూడా నడుస్తామని పీసీసీ కార్యదర్శి డాక్టర్ బత్తెయ్యనాయుడు, వైసీపీ నేత, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, జానవిజ్ఞాన వేదిక నాయకులు షరీఫ్ అన్నారు. టీడీపీ నేతలు విజయ్ కుమార్ నాయుడు, మునిరాజా నాయుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, హరినాథ్, రెడ్డిపల్లి సురేష్, గెడి వేణు, సంక్రాంతి వెంకటయ్య, కుమార్, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఉదయం చిత్తూరు జిల్లా సమన్వయ అధికారి ఇంచార్జ్ ప్రభావతి తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు హాస్పిటల్ వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక ఆరోగ్య కేంద్రాల స్థితిగతులు గురించి తెలుసుకొనుటకు స్వయంగా వచ్చామని తెలిపారు. అయితే కార్వేటి నగరం నూతనంగా భవన నిర్మాణాలు ఆలస్యంగా జరుగుతున్నది అందువల్ల ఇక్కడికి రావాల్సిన పరికరాలు సమయానికి అందటం లేదు ఈ విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్కి నివేదిక అందజేస్తాం ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, యూసఫ్, శృతి, సత్యవాణి, శృతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగులో మెలుకువులు పాటిస్తే అధిక దిగుబడులు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** రైతులు వ్యవసాయ సాగులో మెలుకువులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని, మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత రైతులకు వివరణ ఇచ్చారు. బుధవారం కేయం పురం, కొటారువేడు గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించి, రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు భూసార పరీక్షలు, విత్తన శుద్ధి, ఎరువులు, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పై అవగాహన కల్పించారు. బిందు, తుంపర్ల సేద్యం గురించి అవగాహన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి లోకేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్, వెటర్నరీ అసిస్టెంట్ శరణ్య, గ్రామాల రైతులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.






# ఎస్పీబీకి రంగస్థలం నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఘన గంధరుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకుని బుధవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు తపాలా కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజ మాట్లాడుతూ గాన గంధర్వుడు బాలసుబ్రమణ్యం భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన పాడిన పాటలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. తెలుగు తమిళం కన్నడం హిందీ భాషలలో వేల కొలది పాటలను పాడి దేశ ప్రజలను సంగీత సాగరంలో ఓలలాడించారని పేర్కొన్నారు.

**ఘనంగా దీన దయాల్ జయంతి...**

పేదరిక వర్గాలను ఉన్నత వర్గాలుగా తీర్చిదిద్దడానికి అంత్యోదయ పథకం ప్రవేశపెట్టిన గొప్ప మహనీయుడు పండిత్ దీన దయాల్ అని బిజెపి జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. బిజెపి సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో బుధవారం పండిత్ దీన దయాల్ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప మహనీయుడు, అన్ని కులాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి దీన్ దయాళ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాస్ప పద్మనాభం, సుబ్రహ్మణ్యం రెడ్డి, చెంగల్ రాయులు, నాదముని, యువరాజు, బిజెపి నాయకులు చంద్రబాబు యాదవ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, గురునాథ నాయుడు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యతం నమోదు : పార్టీ నేత ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురవీధులులో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఇంటింటికి షాపు షాపుకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందజేస్తున్న నిధులు. అదేవిధంగా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ప్రజలు సంక్షేమ దృష్ట్యా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్షణగా మారినేడు అత్యధిక మంది బిజెపి సభ్యత%శీ% నమోదును స్వచ్ఛందంగా స్వీకరిస్తున్నారని, నేడు ప్రపంచ దేశాలకు అగ్ర నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని రష్యా దేశంపై జరుగుతున్న యుద్ధాన్ని శాంతిపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వశాంతి కృషి చేస్తున్నారన్నారు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పరిపాలన, ప్రపంచంలో ప్రతి దేశంలోని ప్రధానులు గమనిస్తున్నారని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అనేక దేశాలలో భారతదేశంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రవేశపెడుతున్నారన్నారు, ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయి క్రింద వరకు చేరి ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతున్నారని ,ఆయన చేసిన సేవా కార్యక్రమాలు తమకు నేడు బిజెపి సభ్యత నమోదు రూపంలో ప్రజలు సభ్యత్వం తీసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఫోటో రైట్ అప్ బిజెపి సభ్యత కార్యక్రమంలో కోలా ఆనంద్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి



## కొక్కుపాడు, వంజివాక గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం



**కోట, (వాకాడు) మేజర్ న్యూస్ :** కోట మండలం కొక్కుపాడు, వంజివాక గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కె నిరంజన్ కుమార్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. తద్వారా అధిక దిగుబడులను పొందవచ్చు అన్నారు. పంటల అధిక దిగుబడులకు పీఎం కిసాన్ పథకం కింద సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం లను వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. అధిక మోతాదులో క్రిమిసంహారక మందులు రసాయనిక ఎరువులు వాడవద్దని సూచించారు. ప్రతి రైతు కూడా ఈ క్రాప్ చేయించుకోవాలని తద్వారా విపత్తుల సమయంలో ప్రభుత్వం నుంచి పరిహారం పొందవచ్చు అన్నారు. స్థానిక వీఆర్వో ద్వారా రైతులు కౌలు పట్టాలు పొంది తద్వారా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ గోకులం పథకం ద్వారా పశువులకు షెడ్లు, మేత, వ్యాక్సినేషన్లు పొందవచ్చు అన్నారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు సబ్సిడీ ద్వారా స్ప్రేయర్లు పొందవచ్చు అన్నారు. మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వము ఒక యూనిట్ రూపాయి 50 పైసలకు కరెంటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రెడ్యా నాయక్, ఏపీ సిఎన్ ఎఫ్, వీఎ ఏలు, ఏ హెచ్ ఏ లు,వి ఎఫ్ ఏ లు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు తక్షణమే పెంచాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ కేంద్రమైన సివిల్ సప్లై గోడౌన్ వద్ద హమాలీలకు కూలీరేట్ల పెంపుదల చేసి ఎరియర్స్ తో కలిపి జి.ఓ. విడుదల చేయాలి. రూట్ ఆప్టిమేషన్ రద్దు చేయాలి. అని నల్ల రిబ్బనులతో నిరసన చేస్తూ సివిల్ సప్లై కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్మికులకు పాత అగ్రిమెంట్ అయిపోయి 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నూతన అగ్రిమెంట్ చేయడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తా ఉందని ఆరోపించారు ప్రతినెల ఐదో తారీకు లోపల జీతాలు ఇవ్వాల్సినటువంటి అవసరం ఉందని అలాకాకుండా ప్రతినెల 18 అయినా కూడా జీతాలు చెల్లించలేదని తిరుపతి డిఎం సివిల్ సప్లై కార్మికుల పట్ల నిర్లక్ష్మీ వ్యవహరించడం సరికాదని. కొత్తగా చేరినటువంటి హమాలీలకు పిఎఫ్ కార్డులు ఇవ్వడానికి కూడా డిఎం నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ఉన్నారని ఆరోపించారు. జీతాలు అడిగితే డిటిల పైన నెపం నెప్పుతూ కాలయాపన చేస్తూ ఉన్నారని. జిల్లాలో ఇప్పటివరకు యూనిఫామ్ కుట్టు కూలీలు అడిగితే మేము ఇవ్వమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని డిఎంని ప్రశ్నించారు. ఇట్లాగే కొనసాగితే డీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ జనామాల గురవయ్య. సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, రూరల్ మండలం కార్యదర్శి ఎం శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజు, శ్రీనివాసులు, గురవయ్య, సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, దయాకర్ నాయుడు, గిరి, రుకేష్ బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.




# చైల్డ్ పోర్నోగ్రఫీపై సుప్రీం కోర్టు తీర్పు ఒక మైలురాయి

## - ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చైల్డ్ పోర్నోగ్రఫీ చూడడం, దానికి సంబంధిత సమాచారాన్ని డౌన్లోడ్ చేయడం సమాచార హక్కు చట్టం ప్రకారం నేరం కాదని గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకి వ్యతిరేకంగా 120 మంది ఎన్జీవో భాగస్వాములతో కూడిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ దాఖలు చేసిన పిటిషన్ ని ఆమోదిస్తూ చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, డౌన్లోడ్ చేయడం పోక్సో చట్టం ప్రకారం నేరమేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. చైల్డ్ పోర్నోగ్రఫీ పై చట్ట సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. పోక్సో చట్టంలో బాల అశ్లీలత అనే పదాన్ని బాల లైంగిక దోపిడీ దుర్వినియోగ మెటీరియల్ తో భర్తీ చేయాలని అపెక్స్ కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇటీవల సుప్రీంకోర్టు విడుదల చేసిన ఈ మైలురాయి తీర్పును స్వాగతిస్తూ ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి రమణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది మనందరికీ ఒక నీటి ఘాతుకం. ఇంటర్నెట్ అనేది ఒక ప్రమాదకరమైన మార్గదర్శకం ఇది పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వ్యక్తులు మరియు వాటిని చూడటానికి, డిమాండ్ చేయడానికి, సరఫరా చేయడానికి ఉపయోగిస్తున్నారు. మన కూటమి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ దేశంలో ఈ మార్పును తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందని మేము గర్విస్తున్నాము. 120 ఎన్జీవోలు కూటమితో కూడిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ అనేది పిల్లల లైంగిక దోపిడీ, పిల్లలు అక్రమ రవాణా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా భారతదేశం అంతటా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ తీర్పుతో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఒక ఆదర్శాన్ని నెలకొల్పిందని ఉద్ఘాటిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయ మూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వెలువర్చిన తీర్పు అమలులోకి రావడం వల్ల బాలికలు పైన జరుగుతున్నటువంటి హింస, సామూహిక అత్యాచారాలు మరియు లైంగిక దాడులు అరికట్టవచ్చని పేర్కొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - ఎంపీడీవో రజనీకాంత్, ఈఓపిఆర్డి మోహన్

**ఓజిలి, మేజర్ న్యూస్:** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రజనీకాంత్ ఈఓపిఆర్డి మోహన్ అన్నారు. ఓజిలి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు.అనంతరం గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఇళ్ల చుట్టూ మురుగనీరు చేరకుండా చూసుకోవాలన్నారు. మరుగునీరు చేరడం వల్ల ఈగలు దోమల వాలి మలేరియా డెంగు లాంటి ప్రాణాంతకారమైన వ్యాధులు సంభవించే ప్రభావం ఉందన్నారు. శుభ్రత ముఖ్యమన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలోని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.. నీరు నిలువ ఉండడంవల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులు నమోదు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పురవీధులలో డ్రైనేజీలను శుభ్రం చేసి ,బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు, బాలింతలు , గర్భిణీలు,వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో రజినీకాంత్, ఈఓపిఆర్డి మోహన్ ,సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు అవ్వండి

**- రాష్ట్ర రైతు కార్య నిరోధక కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు**

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలతూరు సచివాలయ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో నిర్వహించారు..ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పుష్పాంజలి మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని 15 రోజులపాటు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా. పారిశుద్ధ్య పనులు, పార్కుల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం, తడి, పొడి చెత్త వేరు చేయడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యతః అందరిపైన ఉందని అన్నారు. పరిశుభ్రత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వర్ణముఖి నది తూములకు గేట్లు ఏర్పాటు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్వర్ణముఖి నది లోని వరద నీరు జనవాస ప్రాంతాల్లోకి రాకుండా బుధవారం ఆనకట్ట తూములకు గేట్లను ఏర్పాటు చేయడం జరిగింది. వాకాడు మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి ఇటీవల ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్వర్ణముఖి నది తూములకు గేట్లు బిగించారు చేయించారు. గ్రామం లో వున్నా తూముల గుండా మురికి నీరు స్వర్ణముఖి నదిలోకి చేరుతుంది. వర్షాకాలం సీజన్లో వరదలు ఉధృతం అయినప్పుడు స్వర్ణముఖి నది లో వరద నీరు అదే తూముల గుండా వాకాడు గ్రామంలోని మసీదు కాలనీ, చాకలి కాలనీ, దర్గా వీధి ఏరియాలో జనావాస నివసిస్తున్న ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని నాయకులకు తెలపడంతో టిడిపి అధికారంలోకి రాగానే టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి స్పందించి వరద నీరు ఆపుదలకు గేట్లను ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు విజయ శేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుతల్లి వృద్ధాశ్రమంలో బుధవారం మదద్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జననం ఈ మాసంలో అయినందువలన ఈరోజు ఇక్కడ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు శాంతి దూత వారి జీవిత చరిత్ర నేటి మానవజాతికి స్ఫూర్తి , వారి ఆదేశాలు మానవజాతి వెలుగుకి ముందుకు సాగడానికి చాలా విలువైన కిరణాలు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలలో వృద్ధుల పట్ల ప్రేమాభిమానంతో మర్యాదలతో వెలగాలని ఉంది. ఆ యొక్క అంశాన్ని స్ఫూర్తిగా తీసుకుంటూ మదద్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ దారుల్ హూదా పుంగనూరు వారు ఇక్కడ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదద్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అలీ అహ్మద్ హుదవి, జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ హుదవి, ట్రెషరర్ ముఫ్తీ సైఫుల్లాహ్ రహ్మాని, ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

# జోరుగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏటి వాకిలి పంచాయతీలోని ప్రసన్నయ్య గారి పల్లి గ్రామంలో టిడిపి నాయకులు మోపురి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం రోజున జోరుగా సాగింది ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇది మన మంచి ప్రభుత్వ కరపత్రాలను ఇంటింటా ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఈ వందరోజుల కూటం ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఆయన మాట్లాడుతూ మా కుటమి ప్రభుత్వ ఈ వంద రోజుల పరిపాలన పై ప్రజలతో మమేకం కావడం జరిగిందని ప్రజల నుండి ప్రభుత్వానికి మంచి మద్దతు లభించిందన్నారు. గతంలో సంతోషంగా జీవించే వాళ్ళం కాదని కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి స్వచ్ఛందంగా ప్రశాంతంగా గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని తమ పనులకు తాము తిరగ గలుగుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధి కొరకు మా ప్రభుత్వం పనిచేస్తుందని తద్వారా గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది దేశంలోనే ప్రథమ గ్రామాలుగా ఉత్తమ రాష్ట్రంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము శ్రీనివాసులు శంకర్ శివకుమార్ దేవా రెడ్డి ఆనంద్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం

**కోట/వాకాడు, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు సహాయర్థం కార్యక్రమంలో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి తోడుగా గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ స్ఫూర్తితో కోట మండలం కొత్తపట్నంకు చెందిన శ్రీ మహాలక్ష్మి హేచరీస్ యాజమాన్యం దువ్వూరు జనార్దన్ రెడ్డి, దువ్వూరు సాగర్ రెడ్డి లక్ష రూపాయులు చెక్కును శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్‌కి వారి స్వగృహంలో కలసి అందజేశారు. కిరాణం అందజేసిన వారిని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అభినందించారు.



# సచ్చిదానందమూర్తి సేవలు శ్లాఘనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య సచ్చిదానందమూర్తి వాల్తేరు ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగ ఆచార్యులుగా, గుంటూరు యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ ప్రిన్సిపాల్‌గా, 1975-78 సంవత్సరాల కాలంలో ఎస్‌వియు ఉపకులపతిగా అద్వితీయవైన సేవలు అందించారని పలువురు వక్తలు కొనియాడారు. ఎస్‌వియు మాజీ ఉపకులపతి తత్వశాస్త్ర విభాగపు సీనియర్ ఆచార్యులు తత్వశాస్త్ర విభాగంలో ఆచార్య సచ్చిదానందమూర్తి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అనేక తత్వశాస్త్ర గ్రంధాలను రచించారని విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.చంద్రయ్య పేర్కొన్నారు. సచ్చిదానందమూర్తి బౌద్ధం, ఆచార్య నాగార్జున తత్వశాస్త్రాలపై గొప్ప పట్టు ఉన్న పరిశోధకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసరావు నాయక్, డాక్టర్ ఎన్ దయాకర్, డాక్టర్ కే జయరామయ్య, మనోవిజ్ఞాన శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కే చంద్రయ్య, పరిశోధకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట తాళి బచావో

**అమలు చేయలేని సూపర్ సిక్స్ పథకాలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం**

**కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల మునుపు ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి కావస్తున్న సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఆధ్వర్యంలో తాళి బచావో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్టీల్ గిన్నెలను మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్, రాష్ట్ర నాయకులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో ప్రజల నుండి వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం సుస్థిర భవిష్యత్తుకు పునాది

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా సుస్థిర భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని ప్రాజెక్ట్ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ నీరజ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం, బయో సైన్స్ అండ్ సెరికల్చర్ న్యాయ విభాగాలు సంయుక్తంగా రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూస) మంజూరు చేసిన ప్రాజెక్టులో భాగంగా సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మహిళలకు మూడు రోజుల పాటు నిర్వహించే ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం రూరల్ మండలం వేమూరు గ్రామంలో ప్రారంభించారు. డాక్టర్ నీరజ, బయో సైన్స్ అండ్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లు సుజాత, సావిత్రి, డిఆర్‌డిఎ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్, డా.ప్రభావతి, ఎపిసిఎన్‌ఎఫ్‌డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం మాట్లాడుతూ మహిళలకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించి ఉత్పాద కత సామర్థ్యాన్ని పెంచి, తద్వారా పర్యావరణ సుస్థిరతను, మహిళా సాధికారతను సాధించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పెస్టిసైడ్లు రసాయనాలు ఎక్కువగా ఉపయోగించడం వల్ల నేల నాణ్యత పాడవడంతో పాటుగా ప్రజా ఆరోగ్యం పైన కూడా దుష్ప్రభావాలు చూపిస్తాయన్నారు. వీటి నివారణకు సేంద్రీయ ప్రకృతి వ్యవసాయం ఉత్తమమార్గమని సుస్థిర భవిష్యత్తుకు ఇవి పునాదిన్నారు. ఈ శిక్షణాద్వారా మహిళలు పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులు నేర్చుకుని కుటుంబ ఆరోగ్యాన్ని, ఆర్థికసుస్థిరత సాధించాలని కోరారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఇన్వెస్టిగేటర్ డా.ఇందిరా ప్రియదర్శిని, అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ పట్టాభిరెడ్డి, మాస్టర్ ట్రెయినర్లు అయ్యప్పనాయుడు, నీలమ్మ, రంగయ్య, 30మంది మహిళలు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిసాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమమును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు మండల వ్యవసాయ శాఖ అధికారిణి దీప కోరారు. మండలంలోని రావి గుంటపాలెం, నిడిగుర్తి గ్రామ పంచాయతీలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఆఫీసర్ దీప మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, సీజన్లో నారుమడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు. పశువులు సీజనల్ వ్యాధులు నివారణ, మత్స్యకార, పథకాలు, రాయితీలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భుజిగేంద్రరావు, తీపలపూడి రమణయ్య, వాకాటి విజయ్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం రోజున మండలంలోని ఏతూరు కుమ్మర నత్తం గ్రామాల్లో టిడిపి జనసేన నాయకులతో కలిసి పర్యటించి 100 రోజుల కూటమీ ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించి ఇది మన మంచి ప్రభుత్వం అని తెలియజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటా తిరుగుతుంటే ప్రజల నుండి ప్రభుత్వానికి మంచి మద్దతు లభించడం జరిగిందన్నారు. ఎక్కడ వెళ్లిన ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ఈ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల కాలంలో సంతోషంగా జీవిస్తున్నామని ప్రజలు అడుగడుగున ప్రభుత్వానికి జననీరాజనం పలుకుతున్నారన్నారు. మేము అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం, చెత్త పన్ను రద్దు చేయడం జరిగిందని, వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక గత వైసిపి పాలనలో గ్రామాల పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడితే మా ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు విడుదల చేసి గ్రామస్వరాజ స్థాపన కోసం పనిచేయడం జరిగిందన్నారు రాబోయే నెలలో సూపర్ సిక్స్ పథకాలు ఒకటిగా ప్రారంభం కావడం జరుగుతుందని దీని వలన నిరుపేదల జీవన విధానం మారుతుందన్నారు పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ టిడిపి నాయకులు ప్రసాద్ స్వామి హరి మహేంద్ర పోలి నాగ బాలకృష్ణ వేణు సుధా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం తెలిపారు. బుధవారం చిత్తూరు రూరల్ మండలం లోని స్థానిక ఎన్ ఆర్ పేట నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోర్ ఎన్టీడో్ప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందు వలస విద్యార్థులందరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబందాలు పెట్టు కోరాదని, ఒక్క సారి సిరంజిలను మరల వాడరాదన్నారు. రక్తమార్పిడి వలన ఈ విష యాలపై ప్రజలలో సైతం అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ స్థావన లో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ కోర్ సంస్థ ఓ ఆర్ లక్ష్మి పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుగుణమ్మకు ఈవో కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఈవోగా నియమితులైన జయ కుమార్ తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం సుగుణమ్మ నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువత నాయకులు డాక్టర్ పత్తిపాటి వివేక్, ప్రసాద్ యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు..



## ప్రజలకు స్వేచ్ఛ వచ్చి 100 రోజులు పూర్తయింది



– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పాలన సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు స్వేచ్ఛ వచ్చి వంద రోజులు పాలన పూర్తయిందని తెలిపారు. శ్రీకాళహస్తి మండలం మేలచ్చురు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొని ప్రజావేదికలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించాలని కోరారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పలమనేరు మేజర్న్యూస్:** రూరల్ మండలంలోని పెంగరగుంట, సముద్రపల్లిగ్రామాలలోపొలం పిలుస్తుంది కార్యక్రమాన్నినిర్వహించారు. ఇందులో పొలం సందర్శనాల్లో భాగంగా వరి పైరకుపొటాషియం,నైట్రేట్(,13-045) ఎరువులు 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి నాగరాజు అనే రైతు పొలంలో పిచ్చుకారి చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మల్బరీ పంట,రైతులను తీసుకునిసందర్శించడం జరిగిందన్నారు.వర్షాలు లేని కారణంగాబోరు లోని నీళ్లుతగ్గుతున్నందుకు రైతులచే వరిపైరుకు పొటాషియం నైట్రేట్ స్ప్రేచేయించడం జరిగిందన్నారు. దీనివలనపైరుకు బెట్టనుతట్టుకునే సామర్థ్యంపెరుగుతుందని పైరులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.గింజలు మొక్క నాణ్యత రంగు మెరుగుపడుతుందని వ్యవసాయ అధికారిని ఏవో సంధ్య తెలిపారు. వ్యవసాయ అనుబంధ తమ శాఖల పురోగతిని రైతులకు వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భువనేశ్వరి, నక్షత్రయ్య,నాగరాజు రెడ్డి,బాలాజీ నాయుడు, రామచంద్ర నాయుడు, జయ ప్రకాష్, ఉమాపతి నాయుడు, అధికారులు కిషోర్ నాయక్, ధనుంజయ రెడ్డితులసి నాయక్, ఏవోభారతి, వెటర్నరీ యూనివర్సిటీ ప్రవీణ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది. భారతీ, ప్రకాష్, సెకరెటరీరామ్ రాజ్,రైతులు సుబ్రహ్మణ్యం, దాము, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవలు అందించండి

### – అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

**తిరుమల మేజర్ న్యూస్:** శ్రీవారి సేవకులు అత్యంత క్రమశిక్షణ, అంకితభావం, భక్తి శ్రద్ధలతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సేవలు అందించడమే కాకుండా యాత్రికులకు అందుతున్న వివిధ సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. తిరుమలలోని సేవాసదన్- 2లో బుధవారం సాయంత్రం జరిగిన సత్సంగ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శ్రీవారి సేవకులు స్వామివారి భక్తులకు సేవలందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము సేవలందించే ప్రాంతాలలో భక్తులకు అందుతున్న సదుపాయాలను గమనించి, వాటిపై అభిప్రాయ సేకరణను చేసి తమకు అందించి, తద్వారా వారికి అందుతున్న సౌకర్యాలు మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు.ఆన్లైన్లో శ్రీవారి సేవ రిజిస్ట్రేషన్తోపాటు, ఎలక్ట్రానిక్ డిప్ సిస్టమ్ ద్వారా ఆలయ విధుల కేటాయింపులు ఎంతో పారదర్శకంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం శ్రీవారి సేవకులకు ఆయనే స్వయంగా ఈ-డిప్ విధానంలో ఆలయ డ్యూటీని విడుదల చేశారు. అంతకుముందు శ్రీవారి సేవకులు కొరకు భజన, ధ్యాన కార్యక్రమాలు జరిగాయి .ఈ కార్యక్రమంలో చీఫ్ పీఆర్వో డాక్టర్ టీ రవి, పీఆర్వో పి.నీలిమ, శ్రీవారి సేవ మరియు ప్రజా సంబంధాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు అక్టోబరు 4న వార్షిక బ్రహ్మోత్సవాల తొలిరోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన దృష్ట్యా పద్మావతి విశ్రాంతి గృహం, పాంచజన్యం, తదితర ప్రాంతాలను అదనపు ఈవో సంబంధిత అధికారులతో కూడి పరిశీలించారు.




## నిర్లక్ష్యంగా చెట్లలో పారబోసిన ఔషధాలు

**శాంతిపురం మేజర్ న్యూస్:** ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడే ఔషధాలను నిర్లక్ష్యంగా గుట్లలో చెట్ల లో పడేసిన సంఘటన మండలలోని రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నారిదొడ్డి సచివాలయంలో ఉంచిన ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఔషదాలు కొత్తపేట నుంచి కొండతిమ్మనపల్లికి వెళ్లే నడకదారి లో నిలిగిరి తోట వద్ద 2 సంవత్సరాలు వరకు ఎక్స్పైర్ డేట్ ఉన్నప్పటికీ ఔషధాలు నిర్లక్ష్యంగా సంబంధిత వైద్య సిబ్బంది పారవేశారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం న్యాయమా అని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడడం ఎంతవరకు న్యాయం అని పలువురు వాపోయారు.ఈ విషయంపై రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకుమారి ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఇది చిన్నారి దొడ్డి గ్రామ సచివాలయానికి సంబంధించిన ప్రజల వినియోగం కొరకు ఉంచినటువంటి ఔషదాలు అని ఈ విషయం తెలుసుకొని నేను సంబంధిత వైద్య సిబ్బంది కి మేము జారీ చేసామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని నిర్లక్ష్యంగా ఎవరు వ్యవహరించిన ఊరుకోమని అన్నారు. ఐనా ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ఔషధాలను ఇంత నిర్లక్ష్యపు వహిస్తున్నటువంటి వైద్య సిబ్బందిపై డి ఎం హెచ్ ఓ చట్ట పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఆనాడే కల్తీ విషయం ప్రజానీకానికి చెప్పా: నరసింహ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి క్షేత్రంలో ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వినియోగిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఈ ఏడాది జనవరిలో వెంకటగిరిలో నిర్వహించిన రా కదలిరా మహాసభలో ప్రజానికానికి తెలియజేశారని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలోని వ్యవస్థలన్నీ కూడా నాశనం చేశారని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘనత జగన్మోహన్ రెడ్డికి, కరుణాకర్ రెడ్డికే దక్కుతుందన్నారు. నాలుగు మాడల వీధులలో ఎటు తిరిగినా కూడా లడ్డు ప్రసాదమైతేనేమి స్వామి వారికి తయారు చేసిన నైవేద్యాలు అయితే నేమి పరిమళమైన గుమగుమలతో భక్తుల ఆస్వాదించేవారు. అలాంటి వ్యవస్థను ఆనాటి దుర్మార్గపు ప్రభుత్వం చివరకు స్వామి వారికి ఉపయోగించే ప్రసాదాలకు సంబంధించి తగిన ముడి సరకులలో కూడా కమీషన్లకు కక్కుర్తి పడి దేవస్థానం ప్రాశస్థ్యాన్నితగ్గించారు. స్వామివారి కైంకర్యాలను కూడా ఆగమ శాస్త్ర పద్ధతుల్లో మార్పులు గావించి వారికి తగిన విధంగా అర్చకులను ఆదేశిస్తూ నిర్వహించిన వైనం భక్తులందరికీ కూడా తెలిసిందే. ఇన్ని రోజుల తర్వాత స్వామి వారి దయతో నిజలు బయటపడ్డాయి అన్నారు. మీరు చేసిన పాపాలను స్వామివారి దృష్టి నుండి తప్పించుకో లేరని జరగబోవు సిట్ విచారణలో మీ పాపాలకు పరిష్కారం మీరే విధించుకోవాలని, శ్రీవారిని వేడుకుంటూ కోట్లాదిమంది భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## మాజీ మంత్రి పరసాపై చిన్న చూపు చూసిన అధిష్టానం

### – పరసా అభిమానులు మౌనం

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ పురుడు పోసుకున్నప్పటి నుండి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి నమ్మిన బంటు లా ఉంటూ ఆయన వెంట నడిచిన మాజి మంత్రి పరసా వెంకటరత్నయ్య ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరుపున సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేసి బంగ పడ్డారు తరువాత తన కూతురుకి లేదా అల్లుడు కి అయిన ఒక్క అవకాశం ఇవ్వమని కోరాడు కాని అదిష్టానం నో ఛాన్స్ చెప్పడంతో చేసిది ఏమి లేక మీరు ఎవరికి టికెట్ ఇచ్చిన నా వంతు గెలుపు కోసం కృషి చేస్తా అన్నట్లు తెలిసింది అనంతరం నెలవల విజయ శ్రీ కి టికెట్ ఖరారు కావడంతో మనసు చంపుకుని విజయశ్రీ గెలుపు కోసం మండు టెండలో ఆమె గెలుపు కోసం పోరాడిన సంగతి తెలిసిందే అందరి కుషి తో ఆమె మంచి మెజారిటీతో గెలుపొందారు తరువాత కొంత కాలం పార్టీ సమావేశాలకు దూరం దూరం కాని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు నాకు అన్యాయం చేయడు నాకు ఏదైన రాష్ట్ర క్యాబినేట్ పదవి దక్కుతుంది అన్న ఆశలో ఉన్న పరసా కి సామాన్య కార్యకర్తకి దక్కవలసిన డైరెక్టర్ పదవి అదిష్టానం ఖరారు చేయడంతో ఒక్క సారి ఖంగు తిన్నాడు. దీంతో ఆ వార్త విన్నఆయన అభిమానులు మాత్రం ఒక మంత్రి పదవి అనుభవించిన వ్యక్తికి డైరెక్టర్ పదవి ఇవ్వడంపై సూళ్లూరుపేట నియోజక వర్గంలో 'ఉన్న ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక నైనా మా నాయకుని సేవలు గుర్తించి ఆయనకు న్యాయమైన పదవి ఇవ్వాలని కోరుతున్నారు.